TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
9490617567 9490617666

| మల్కాజ్‌గిరి | సంపుటి : 01 | సంచిక : 96 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు | గురువారం, సెప్టెంబర్ 11 2025 | పేజీలు : 8 | వెల : రూ. 4/- |
|---|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 01 | ISSUE NO : 96 | CHIEF EDITOR : CHINNABABU | Thursday,September,11,2025 | PAGES : 8 | RS : 4/- |

## దేశాభివృద్ధికి కృషి చేస్తా- ప్రజాస్వామ్యంలో
# అధికార, ప్రతిపక్షాలు రెండూ అవసరమే

**న్యూ ఢిల్లీ :** నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్ష 'ఇండియా' కూటమి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల తేడాతో ఆయన విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం తన విజయంపై రాధాకృష్ణన్ మీడియాతో మాట్లాడారుఇది ప్రతి భారతీయుడి విజయంగా అభివర్ణించారు. ఉపరాష్ట్రపతిగా దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ప్రకటించారు. అందరం కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. ప్రధాని మోదీ సంకల్పం వికసిత భారత్ సాధించాలంటే ప్రతి విషయంలో రాజకీయాలు చేయకూడదన్నారు. అలాగే, ప్రజాస్వామ్యంలో అధికార పక్షం, ప్రతిపక్షం రెండూ సమానంగా అవసరమని, ఇవి ఒకే నాణానికి రెండు వైపులని వ్యాఖ్యానించారు."2047 నాటికి వికసిత్ భారత్ సాధించాలంటే, ప్రతి విషయంలోనూ రాజకీయాలు చేయకూడదు. ఇకపై మనం అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. నా కొత్త బాధ్యతలో దేశ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తాను. ప్రజాస్వామ్యంలో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలు రెండూ ముఖ్యమైనవి. అవి ఒకే నాణానికి రెండు వైపుల లాంటివి. ప్రజాస్వామ్య ప్రయోజనాలు పరిగణనలోకి ముందుకుసాగుతాను"– సీపీ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతిజాతీయవాద భావజాలం విజయంఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష ఇండియా కూటమి చేసిన ప్రచారాన్ని కూడా సీపీ రాధాకృష్ణన్ తనదైన శైలిలో



స్పందించారు. 'ఇండియా' కూటమి ఈ పోటీని ఒక సైద్ధాంతిక పోరాటంగా అభివర్ణించిందన్నారు. ప్రతి ప్రభుత్వ పదవికి కొన్ని ప్రాముఖ్యతలు, పరిమితులు ఉంటాయని, ఆ పరిధిలోనే పని చేయాల్సి ఉంటుందని సీపీ రాధాకృష్ణన్ ఉద్ఘాటించారు. ఎన్నిక వరకే రాజకీయాలు చేయాలని, ఆ తర్వాత పాలిటిక్స్‌ను పక్కన పెట్టి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు."ప్రతి పదవి ముఖ్యమైనదే. ప్రతి పదవికి దాని సొంత పరిమితులు ఉంటాయి. ఆ పరిధిలో ఉండి మనం పని చేయాలని అర్థం చేసుకోవాలి. అవతలి పక్షం (ఇండియా కూటమి) ఇది ఒక సైద్ధాంతిక పోరాటమని చెప్పింది. కానీ ఓటింగ్ సరళిని బట్టి చూస్తే, జాతీయవాద భావజాలం విజయం సాధించిందని మనకు అర్థమవుతుంది"–సీపీ రాధాకృష్ణన్ప్రధాని మోదీ, రాష్ట్రపతి అభినందనలుఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. ఫలితాలు విడుదలైన అనంతరం కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, ప్రహ్లాద్ జోషి, జేపీ నడ్డాతో కలిసి రాధాకృష్ణన్ ఇంటికి మోదీ వెళ్లారు. అలాగే, ఎక్స్ ద్వారా కూడా మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విజయం సాధించినందుకు సీపీ రాధాకృష్ణన్ జీకి అభినందనలు. ఆయన జీవితం ఎల్లప్పుడూ సమాజానికి సేవ చేయడానికి, పేదలను, అట్టడుగు వర్గాలను శక్తివంతం చేయడానికి అంకితమైంది. ఆయన ఒక గొప్ప ఉపరాష్ట్రపతిగా ఉంటారని, మన రాజ్యాంగ విలువలను బలోపేతం చేస్తారని, పార్లమెంటరీ చర్చను మెరుగుపరుస్తారని విశ్వసిస్తున్నాను అని మోదీ ట్వీట్ చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా సీపీ రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా జీవితంలో ఆయనకు ఉన్న దశాబ్దాల అనుభవం దేశాభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

## జూబ్లీహిల్స్ నుంచే
# జైత్రయాత్ర



**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అక్టోబర్ చివరి వారం గానీ, నవంబర్ మొదటి వారంలో గానీ ఉంటుందని, ఈ ఎన్నికల్లో మెజార్టీతో తమ పార్టీ అభ్యర్థి గెలవాలని భారత రాష్ట్ర సవి ంతి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఇక్కడ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని అన్నారు. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాదు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటుకు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు) అనుకుంటున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లదని..నెరవేర్చేందుకు అందరమూ కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించా రు. "ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజ లో ఉన్నాం. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి" అని కేటీఆర్ అన్నారు. మాగంటి సునీత మాట్లాడుతూ%శ% తన భర్త దివంగత గోపీనాథ్ లాగే తనకూ అండగా ఉండాలని కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరమూ కలిసి పనిచేద్దామన్నారు. భారత రాష్ట్ర సమితిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో తగ్గిన
# శిశు మరణాలు

**హైదరాబాద్:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దూరదృష్టి వల్లే రికార్డు స్థాయిలో శిశు మరణాలు తగ్గాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణలో శిశు మరణాల రేటు రికార్డు స్థాయిలో తగ్గినట్లుగా తాజాగా నివేదికలు వెలువడ్డాయి.శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ నివేదిక–2023ప్రకారం.. 2013లో దేశవ్యాప్తంగా 40 పాయింట్లుగా ఉన్న శిశు మరణాల రేటు 2023 నాటికి 25 పాయింట్లకు తగ్గింది. తెలంగాణలో ఈ రేటు 18గా నమోదైంది. ఇది జాతీయ సగటు కంటే మెరుగైన వృద్ధి రేటు సాధించినట్లుగా అధికారులు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో శిశు మరణాల రేటు 44 నుంచి 28కి, పట్టణ ప్రాంతాల్లో 27 నుంచి 18కి తగ్గినట్లు శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ నివేదిక–2023లో తేలింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో భారీగా తగ్గిన శిశు మరణాల రేటుపై మాజీ మంత్రి హరీశ్ రావు ( ఎక్స్ '%శ%' వేదికగా పోస్టు పెట్టారు.2011–13లో తెలంగాణ శిశు మరణాల రేటు (41.2గా ఉండగా, 2021–23 నాటికి అది 18కి పడిపోయిందని హరీశ్‌రావు తెలిపారు.



ఇది చారిత్రాత్మకమైన 52 శాతం తగ్గుదలను సూచిస్తుందన్నారు. ఇది కేవలం కేసీఆర్ దూరదృష్టి మాత్రమేనని పేర్కొన్నారు. కేసీఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లు, అమ్మ ఒడి వాహనాలు, తల్లి, బిడ్డ సంక్షేమ చర్యలు వేలాది ప్రాణాలను కాపాడాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఖాళీ వాగ్దానాలతో ప్రజలను మోసం చేసినప్పటికీ.. కేసీఆర్ దేశం గర్వించేలా ఉత్తమ ఫలితాలను అందించారని.. ఇదే నిజమైన తెలంగాణ మోడల్ అని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో చంద్రన్నతోనే
# అభివృద్ధి సాధ్యం



**(అనంతపురం):** సీఎం చంద్రబాబునాయుడుతోనే అభివృద్ధి సాధ్యమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండు మల తిప్పేస్వామి అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. మంగళవారం బాలాజీన గర్‌లోని టీడీపీ కార్యాలయంలో రొళ్ల మండలం అవినకుంట, జీజీహట్టి, దొడ్డేరి గ్రామాలకు చెందిన 20 చేరాయి.గుండుమలతి ప్పేస్వామి, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దేవేంద్రప్ప సమక్షంలో వారు పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని పనులకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు.ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి అనేక మంది టీడీపీలోకి రావడానికి మొగ్గు చూపుతున్నారన్నారు. అవినకుంట, జీజీ హట్టి, దొడ్డేరి గ్రామాలకు చెందిన వెంకటప్ప, సిద్ధప్ప, ఉమేష్ తోపాటు 20కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, లక్ష్మీనారాయణ, నరసింహారాజు, భక్తర్, కన్వీనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం

**నల్గొండ:** కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ– కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన (బుధవారం) మీడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేస్తుందని ఆరోపించారు.రాజకీయ కక్ష సాధింపు చర్యలకు తాము పాల్పడమని, చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కమిటీల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని, ఒక్కో




కమిటీ రిపోర్ట్ వచ్చాక దోషులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎఫ్ – 1 రేసులో క్యాబినెట్ తీర్మానం లేకుండా విదేశీ కంపెనీలకు ఇవ్వడం.. ఎలక్టోరల్ బాండ్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చినట్టు ఆధారాలు ఉన్నప్పుడు ఎవరు ఆపినా వారి అరెస్టులు ఆగవని ఆయన స్పష్టం చేశారు.

## మేడారం జాతరపై
# రాజకీయం చేయొద్దు



**ములుగు జిల్లా:** మేడారం జాతరపై రాజకీయం చేయొద్దు.ములుగు జిల్లామేడారం మహా జాతర నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఏబీఎన్ ఛానల్‌తో మంత్రి సీతక్క మాటాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మేడారం అభివృద్ధికి ముందు నుంచే ప్రణాళికలు చేస్తున్నారని మంత్రి సీతక్క తెలిపారు. గద్దెల మార్పుపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం అభివృద్ధిని విస్మరించారని, కానీ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ముందుగానే జాతరకు ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి పనులను స్వయంగా సమీక్షిస్తున్నారని సీతక్క అన్నారు.మేడారం గద్దెల దగ్గర మార్పులు చేస్తున్నట్లు తెలిపారు. తాము, పూజారులు చేసిన మార్పులపై సీఎం రేవంత్ సంతృప్తి చెందలేదని.. అందుకే ఆయనే స్వయంగా గద్దెల దగ్గరకు వస్తున్నారని వివరించారు. ఈ నెల 13న లేదా 14న సీఎం మేడారం పర్యటనకు వస్తారని తెలిపారు. అయితే, గద్దెల మార్పుపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. పూజారులు, భక్తుల మనో భావాలు దెబ్బతినకుండా మార్పులు చేస్తామన్నారు. మేడారం జాతరపై రాజకీయం చేయవద్దని, భక్తి భావంతో చూడాలని సూచించారు. మహాజాతర సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండాచేస్తున్నట్లు సీతక్క పేర్కొన్నారు.

## భారీ హెచ్చరికలు జారీ



**హైదరాబాద్:** వాతావరణ శాఖ ఇప్పటికే పలు జిల్లాల్లో పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, భూపాల పల్లి, మహబూబాబాద్, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలతో పాటు పిడుగులు సంభవించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించబడింది. 14వ తేదీ వరకు వర్షపాతం కొనసాగుతుందని హెచ్చరికల్లో వెల్లడించారు. హైదరాబాద్ నగరంలోనూ వర్షం ఉపశమనం కలిగించిన ప్పటికీ, ట్రాఫిక్ సమస్యలు మరింత పెరిగాయి. పంజాగుట్ట, అమీర్ పేట్, సికింద్రాబాద్, కూకట్‌పల్లి, ప్రాంతాల్లో నీటితో రహదారులు మునిగిపోయాయి. డ్రైనేజీలు పొంగిపొర్లడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చేవెళ్ల పట్టణంలో ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారింది. బాలికల పాఠశాలలో వర్షపు నీరు చేరడంతో విద్యార్థులు ఇంటికి వెళ్లేందుకు కష్టాలు పడ్డారు.

## రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే
# ఉద్దేశం మోదీ, షాకు లేదు

**న్యూ ఢిల్లీ :** రాజ్యాంగాన్ని సురక్షితంగా ఉంచడం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్దేశం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు లేదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జు ఖర్గే ఆరోపించారు. గుజరాత్‌లోని జునాగఢ్‌లో విలేకరులతో మాట్లాడిన ఖర్గే, రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ లాంటి వారి వల్లే దేశం ఐక్యంగా ఉందన్నారు. నేడు మరో ఇద్దరు వ్యక్తులు మాత్రం రాజ్యాంగం సురక్షితంగా ఉండాలని కోరుకోవడం లేదని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు అనుకోవడం లేదని ఖర్గే ఆరోపించారు."ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో పోటీ చేయడం సహజం. రాజ్యాంగాన్ని కాపాడడం, ప్రజాస్వామ్యాన్ని సురక్షితంగా ఉంచడమే మా లక్ష్యం. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లాభాయ్ పటేల్ లాంటి గొప్ప వ్యక్తులు ఇక్కడే జన్మించి స్వాతంత్ర్యాన్ని సంపాదించారు. వీరిద్దరూ ఎంతో గౌరవప్రదమైన వ్యక్తులు. ఈ దేశం ఐక్యంగా ఉండడానికి కారణం ఈ ఇద్దరు వ్యక్తులే. కానీ మరో ఇద్దరు వ్యక్తులకు మాత్రం రాజ్యాంగం, ప్రజాస్వామ్యం సురక్షితంగా ఉండడం ఇష్టం లేదు."మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడుఅటు ఉపరాష్ట్రపతి ఎన్నిక ఫలితాలపై స్పందించిన ఖర్గే,



ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల యుద్ధమనేది సాధారణమని వ్యాఖ్యానించారు. తమకు మెజార్టీ లేదని, తమకు ఎన్ని ఉన్నాయో అన్ని ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. అంతకుముందు కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌పై దర్యాప్తు జరగాలని కోరారు. "ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఒకవేళ ఇండీ కూటమి నుంచి క్రాస్ ఓటింగ్ జరిగితే కచ్చితంగా దర్యాప్తు చేయించాలి. క్రాస్ ఓటింగ్ అనేది చాలా తీవ్రమైన అంశం. ఇప్పుడు మీరు చెబుతున్నది నిజమా కాదా అని శాస్త్రీయమైన విచారణ జరగాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు.అంతకుముందే ఇండీ కూటమిలో క్రాస్ ఓటింగ్ జరిగిందంటూ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఎక్స్‌లో పోస్ట్ చేశార. "ఇండీ కూటమిలోని కొందరు ఎంపీలకు నా ధన్యావాదాలు. కొందరు వారి మనసాక్షి ప్రకారం ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ఓటు వేశారు. కానీ మా ఎన్డీఏ కుటుంబ సభ్యులు మాత్రం ఐక్యంగా ఉన్నారు. నిజమైన దేశభక్తుడు, సమర్థుడైన ఉపరాష్ట్రపతిని ఎన్నుకున్నందుకు అందరికి ధన్యావాదాలు." అని కేంద్ర మంత్రి కిరణ్? రిజిజు అన్నారు.రాధాకృష్ణన్‌కు ఊహించిన దానికంటే 14 ఓట్లు ఎక్కువపార్లమెంటు ఉభయసభల్లో సీట్లు 788 ఉండగా రాజ్యసభలో ఆరు, లోక్‌సభలో ఒకటి ఖాళీగా ఉండటంతో 781 మందికి ఓటువేసే హక్కు లభించింది. కి చెందిన ఏడుగురు,4, శిరోమణి అకాళీదళ్‌కు చెందిన ఒకరు ఓటింగ్‌కు దూరంగా ఉండగా 769 మంది ఎంపీలకు ఓటింగ్ అవకాశం దక్కింది. పోలింగ్ ముగిసేటప్పటికి 767 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. చెల్లని ఓట్లు 15 చొప్పున ఉండగా చెల్లుబాటైన ఓట్లలో ఎన్డీయే అభ్యర్థికి 60.10శాతం, ప్రతిపక్షాల అభ్యర్థికి 39.89శాతం ఓట్లు వచ్చాయి. అయితే రాధాకృష్ణన్‌కు ఊహించిన దానికంటే 14 ఓట్లు ఎక్కువ రాగా, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఆ మేరకు తగ్గాయి. ప్రతిపక్షాల వైపు ఉన్నవారు అభ్యర్థికి క్రాస్ ఓటింగు చేసినట్లు స్పష్టమవుతోంది. దాదాపు 40 మంది ఎంపీలు ఆత్మ ప్రబోధానుసారం ఓట్లువేశారని లోక్‌సభలో విప్ సంజయ్ జాయస్‌వాల్ చెప్పారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రాష్ట్ర అరాచక పాలనను తరిమికొడదాం - బీజేపీ నేతలు



**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్10' :** షాద్‌నగర్ పట్టణంలోని ఏ బి కంప్లెక్స్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీజేపీ యువనాయకులు ప్రశాంత్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కురుమయ్య, టౌన్ కార్యదర్శి రాజేష్ నాయక్ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరీ నిర్మూలన కోసం నిజాం, రజాకారులు, జమీందారులు, దొరలపై నడుం బిగించి పోరాడిన విరనారి చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రతి మహిళా ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతం కొనసాగుతున్న అరాచక పాలనకు వ్యతిరేకంగా నిలబడి, బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, మల్లేష్, అంజి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకి ఏ కష్టమొచ్చినా నేనుంటా

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్





**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్10:** కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు గోశికె నర్సింలు, బీఆర్ఎస్ కార్యకర్త నాగిళ్ళ బాలరాజ్ ఇటీవల ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్ళి పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ అంజి రెడ్డి, మాజీ సర్పంచులు సావిత్రి బాలరాజ్ గౌడ్, వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్ మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, నాయకులు మధు గౌడ్, రాంరెడ్డి, జమాల్, కృష్ణ, భాస్కర్, రామస్వామి, కృష్ణారెడ్డి, నరసింహా రెడ్డి, కిషోర్, నరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ఏటూరునాగారం లో ఐటీడీఏ కార్యాలయంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్బంగా చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులార్పించారు

## సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్



**ములుగు జిల్లా(ప్రతినిధి )నమస్తే భారత్:**చేర్ప రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు నడవాలి అని నిజాం కాలంలో దొరలకు, భూసాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారు అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మేడారం మ్యూజియం ఇంచార్జి కుర్సం రవి, ఉపాధ్యాయులు కొమరం సాంబశివరావులు పాల్గొన్నారు

# బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు శాంతి కుమార్ కు ఘన సన్మానం



**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్10:**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఇటీవలే నియమితులైన బండారు శాంతి కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయ కురుమయ్య. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీని మరింత బలపరచడంలో శాంతి కుమార్ నాయకత్వం కీలకమవ్వాలని ఆయన దూరదృష్టి మార్గదర్శకత్వం లో పార్టీ మరింత శక్తివంతం కావాలని వారు అన్నారు భవిష్యత్ లో మరింత ఉన్నత చేరుకోవాలని వారు అన్నారు.

# మంత్రి చేతుల మీదుగా సీఎంఆర్ చెక్కుల పంపిణి



**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:** నారాయణపేట్ జిల్లా, మక్తల్ నియోజకవర్గ హెడ్ క్వార్టర్ లో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ అభివృద్ధి మాత్స్యశాఖ క్రీడాలు మరియు యువజనులు శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి. చేతుల మీదుగా4,32,000. రూపాయలు, ఉట్కూర్ మండలానికి చెందిన సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేయడం, జరిగినది. ఇట్టి సీఎంఆర్ చెక్కులు పంపిణీ కార్యక్రమం లో ఉట్కూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డి,యగ్నేశ్వర్ రెడ్డి,పులిమామిడి గ్రామ అధ్యక్షుడు, ధన్వాడ,బాలరాజ్ కొల్లూరు,రవి అర్ఫాత్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# మరిపెడ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్



**నమస్తే భారత్ :-మరిపెడ :**అసోసియేషన్.ఆధ్వర్యంలో మానుకోట జిల్లా కమిటీ నిర్ణయం మేరకు జిల్లా లోని అన్ని మండలాలు ఒకే సారి ది 10.09. 2025 న సాయంత్రం 4.00 గం.లకు ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. సెప్టెంబర్ 19,20,21 తేదీలలో ఓం కన్వెన్షన్ నార్సింగి ,హైదరాబాద్ లో జరిగే ఫోటో ఎక్స్పోలో అందరూ పాల్గొని.విజయవంతం చేయాలని మరిపెడ మండల అసోసియేషన్ అధ్యక్షులు జాటోతు నరేష్ సభ్యులను కోరారు.ఇట్టి కార్యక్రమంలో మానుకోట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ ఫక్రుద్దీన్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు బాదావత్ భద్రు మండల ఉపాధ్యక్షులు బానోతు రవి,సహాయ కోశాధికారి మధు, సభ్యులు. సురేష్,వెంకన్న,సాయి,హనుమంతు తదితరులు పాల్గొన్నారు


# ఆదివాసుల సంస్కృతిని గౌరవించక పోతే వాస్తు ప్రకారం పతానానికి గురికాక తప్పదు

**ప్రభుత్వం ఏక పక్ష నిర్ణయాలు తీసుకోకూడదు**
**ఆదివాసిల సమస్యలపై ఎందుకింత నిర్లక్ష్యం?**
**సర్కార్ పై తుడుం దెబ్బ, ఆదివాసీ విద్యార్థి సంఘాల ఫైర్**



**ములుగు జిల్లా నమస్తే భారత్ (ప్రతి నిధి):**అడవిలో పుట్టి అడివిలో పెరిగి అడవిలో ఉన్న కొయ్య పేరు నుండి కోయగా మారి పూర్వం అనాదిగా సింధు నర్మద నదుల భూగర్భన కోయ మూలాల తాళ్ల ప్రతులు నేటికీ అక్కడ ఉన్నాయి ప్రకృతిని పూజించే అంటే పంచభూతాలను పూజించే మా కోయ జాతి నేడు అధికార దర్పణంతో సంస్కృతి సాంప్రదాయాలను ఆచార వ్యవహారాలను మా ఆదివాసి ఆడబిడ్డ మంత్రి సీతక్క కాపాడాలని విన్నవిస్తున్నాం మేడారం పూజారులు గద్దెల మార్పిడిపై తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు ఇప్పటికే మనువాద బ్రాహ్మణిజం ఎండోమెంట్ శాఖ పేరుతో జాతరను కమర్షియలగా చేసి 400 హుండీలు ఏర్పాటుచేసి జాతరను వ్యాపారంగా. మార్చి ఎండోమెంట్ ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ మేడారం పూజారులను మోసం చేస్తున్నారు షెడ్యూల్ ఏరియాలో గల మేడారంలో స్వయం ప్రతిపత్తి ఎక్కడుంది 12వ శతాబ్దంలో. కాకతీయ సైన్యంతో మన కోయ జాతి రక్తం చిందించి యుద్ధం చేసింది మేడారం ప్రాంతం పరాయికరణ కావటానికాలేక ప్రభుత్వం ఆధిపత్యం చేయడానిక సమ్మక్క సారలమ్మ తల్లులను విస్మరించిన ఏ ప్రభుత్వాలు గానీ బతికి బట్ట కట్ట కట్టలేదు. ఇది చరిత్ర చెబుతున్న నగ్నసత్యం ఇప్పటికే ఈ మూడు సంవత్సరాలలో వరదలు రావడం ప్రజల ప్రాణాలు పోవటం అడవిలో చెట్లు భారీ వృక్షాలు పడిపోవడం మనం చూశాం ఏజెన్సీ లో ఎందుకు జరుగుతుంది ఇలా దీనికి ఒకటే సమాధానం మనసులు చేసే పాపాలు దోపిడీ ఎక్కువైపోయాయి ధర్మం గతి తప్పింది.ప్రకృతి కన్నెర్రచేస్తుంది అందుకే ఇదంతా జరుగుతుంది ఇది వాస్తవం కాదా గద్దెల మార్పిడిలో కోయ మూలాలు తెలిసిన మన పూర్వీకుల వడ్డెలతో తలపతులతో ఆదివాసి సంఘాలతో సంప్రదింపులు జరుపండి ఏకపక్ష నిర్ణయాలు మంచిది కాదు మొదట మేడారం గ్రామానికి మంచి జరగాలి ఆ తర్వాతనే ఏదైనా దయచేసి మేడారం పూజారులు గద్దెల మార్పిడిలో. మరొకసారి పునర ఆలోచన చేయాలని గిరిజనుల మనవి

# హిందూ ముస్లిం ఉత్సవ కమిటీల సభ్యులు ఎస్పీ కి సన్మానం





**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**నారాయణపేట జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు మిలాద్ ఉన్ నబీ పండగలు విజయవంతంగా నిర్వాహణలో పోలీసు విభాగం అందించిన భద్రత, సహకారం పట్ల హిందూ ముస్లిం ఉత్సవ కమిటీల సభ్యులు బుధవారం ఉదయం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.జిల్లా పోలీస్ శాఖ సమగ్ర భద్రతా ఏర్పాట్లు శాంతిభద్రతలు మతసామరస్య వాతావరణం నెలకొల్పడంలో చేసిన కృషి అభినందనీయమని తెలిపారు. ఎస్పీ ప్రత్యేక చొరవతో ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయని వారు తెలిపారు.దీనికి స్పందించిన ఎస్పీ ఇరువూరు మతా పెద్దలు, ప్రజల పరస్పర సహకారంతో ఉత్సవాలను విజయవంతంగా శాంతియుతంగా నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారంతో ప్రతి పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మతసామరస్యాన్ని చాటాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం మత పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలి





**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో యం ఓ టి. ఆర్ఎస్ఐ శివ శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యం టి ఓ మాట్లాడుతూ. జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు నేరాలు జరగకుండా చూడాలని సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. వాహనాలకు ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల మెకానిజం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతిరోజు శుభ్రపరుస్తూ కండిషన్ లో ఉంచుకోవాలని సమయానికి ఆయిల్ సర్వీసింగ్ చేయించుకోవాలని సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో పై అధికారులకు వాహనాన్ని అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. వాహనాన్ని నడిపించే సమయంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్ణవుట్ యూనిఫామ్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సైన్ బోర్డ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తుపదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని హెచ్చరించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న మోటార్ వాహనాల యొక్క మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని పోలీసు మోటార్ వాహన డ్రైవర్లు, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ సాధనకు బీసీలు రాజకీయ లడాయికి సిద్ధం కావాలి

**రిజర్వేషన్ సాదనకు బీసీలు రాజకీయ లడాయికి సిద్ధం కావాలి**
**- పార్టీలు బీసీ బిల్లుకు నోటితో మద్దతు ఇస్తూ, నొసటితో వ్యతిరేకిస్తున్నాయి**
**- 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో కేంద్రం తాత్సారం చేస్తోంది**
**- దసరాలోపు రిజర్వేషన్లు అమలు చేయకుంటే బీసీల సత్తా చాటుతాం**
**-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**



**నమస్తే భారత్ :-తొర్రూర్ :**బీసీ రిజర్వేషన్లు 42 శాతం సాధించేందుకు బీసీలు రాజకీయ లడాయికి సిద్ధం కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు నోటితో మద్దతు తెలుపుతూ, నొసటితో వ్యతిరేకిస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఉన్నా, దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు కనీసం 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో కేంద్రం తాత్సారం చేస్తోంది అని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్లో చట్టం చేయాలని, ప్రతిపక్ష ఇండియా కూటమి కూడా రిజర్వేషన్ కోసం డిమాండ్ చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రం నుంచి ఉన్న బీజేపీ నాయకులు కేంద్రానికి వినతిపత్రం కూడా ఇవ్వలేదని ఆరోపించారు. అగ్రవర్ణాలకు 9 శాతం ఉన్నప్పటికీ 10 శాతం రిజర్వేషన్ ఇచ్చారు. అయితే 60 శాతం జనాభా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎందుకు ఇవ్వకూడదు? దసరా పండగ లోపు రిజర్వేషన్లు అమలు చేయకుంటే, భువనగిరిలో లక్షలాది బీసీలతో బహిరంగ సభ నిర్వహించి సత్తా చాటుతాం అని జాజుల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వైరి రవికృష్ణ, కేయూ ప్రొఫెసర్ సంగిని మల్లేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదగాని సోమయ్య, జిల్లా అధ్యక్షుడు గుండ గాని వేణు, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్, జిల్లా యూత్ అధ్యక్షుడు బసనబోయిన మురళి యాదవ్, నాయకులు తాళ్లపల్లి బిక్షం గౌడ్, నిమ్మల వెంకన్న గౌడ్, బొమ్మన బోయిన వెంకన్న యాదవ్, లింగమూర్తి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు

# పిల్లల్లో సృజనాత్మక ను పెంపొదించుతున్న ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్

**సైన్స్, ఆర్ట్స్ నైపుణ్యలు వెలికి తీయాలి**
**అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ ఇంచార్జి(ఏసీజీఈ) మందుల శ్రీరాములు**
**క్రియేటివిటీ క్లబ్ లో భాగంగా మంచి కార్యక్రమాలు చేస్తున్న ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్.**




**నమస్తే భారత్ :-మహబూబాబాద్ :**ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కో – ఆర్డినేటర్ భూక్యా స్రవంతి ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా పర్వతగిరి పాఠశాలలో ఉపాధ్యాయలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రియేటివిటీ క్లబ్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయలకు సైన్స్ మరియు పెయింటింగ్ గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ ఇంచార్జి(ఏసీజీఈ) మందుల శ్రీరాములు, క్రియేటివ్ క్లబ్ కో–ఆర్డినేటర్ మల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీజీఈ మందుల శ్రీరాములు మాట్లాడుతూ పర్వతగిరి గ్రామంలో ప్రథమ్ సంస్థ వాళ్ళు ఈ చక్కటి అవకాశాన్ని కల్పించి, విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సైన్స్, ఆర్ట్ కార్యక్రమాలలో నైపుణ్య కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలలో ఇలాంటి సైన్స్, ఆర్ట్స్ నైపుణ్యలు వెలికి తీయాలి. మనకు కూడా ఇలాంటి శిక్షణలు అవసరం అని, భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ సేవలు చేసి మంచి గుర్తింపు తెచ్చి అత్యుత్తమ స్థానంలో ఉండాలని ఏసీజీఈ అధి కారి శ్రీరాములు అన్నారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న ఉపాధ్యా యనీ ఉపాధ్యాయలకు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారు ప్రశంస పత్రాలు ఇచ్చి అభినందనలు తెలియజేసారు. మా పిల్లలలో ఉన్న కళలను మాకు చూపిస్తూ వారిలో సరికొత్త హంగుల తో పిల్లలు మెరుగుపరుచుకుంటు న్నారు, ఇలాంటి సృజనా త్మకతను కలను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకు చాలా అవసరం అని, ఇలాంటి చక్కటి కార్యక్రమాలు చేస్తున్న ప్రథమ్ సంస్థ మహబూబాబాద్ జిల్లా కో–ఆర్డినేటర్ స్రవంతి, క్రియేటివ్ క్లబ్ కో–ఆర్డినేటర్ మల్లయ్య ని ఏసీజీఈ అధికారి శ్రీరాములు, పాఠశాల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయలు అభినందించారు.

# బూర నర్సయ్య గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన భాజపా సీనియర్ నాయకులు బిజ్వార్ మహేష్ గౌడ్



**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్:**భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ గారిని బుధవారం తన నివాసంలో భాజపా సీనియర్ నాయకుడు బిజ్వార్ మహేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ బూర నర్సయ్య గౌడ్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించడంపట్ల రాష్ట్ర అధ్యక్షులు రా%శీ%చందర్ రావుకు కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పటిష్టం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి సత్తా చాటడం ఖాయమన్నారు. తెలంగాణలో జరిగే శాసనసభ ఎన్నికలలో బిజెపి అధికారం చేపట్టడం తథ్యమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్ఎస్,కాంగ్రెస్ పాలనను చవి చూసిన తెలంగాణ ప్రజలు ప్రత్యామ్నాయంగా బిజెపి వైపు చూస్తున్నారని,స్థానిక సంస్థల ఎన్నికలు ఏ క్షణాన నిర్వహించిన బిజెపి సిద్ధంగా ఉందని,ఓటమి భయంతోనే కాంగ్రెస్ వెనుకంజ వేస్తుందని మహేష్ గౌడ్ ఆరోపించారు.

# చాకలి ఐలమ్మ పోరాటం ఆదర్శం



**నమస్తే భారత్ :-మరిపెడ :**సాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ, ఆమె చూపిన స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఎం.డి. అబ్దుల్ రషీద్ నివాళులర్పించారు.ఈ సందర్భం గా మాట్లాడిన ఆయన,సాకలి ఐలమ్మ సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడి,ప్రజలకు ధైర్యం నింపిన మహనీయురాలు. ఆమె చూపిన దారి నేటి తరానికి స్ఫూర్తిదాయకం. సమాన హక్కుల కోసం పోరాడే ప్రతి ఒక్కరికి ఐలమ్మ పోరాటం ఆదర్శం.అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చెల్లని ఓటు వేసిన ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలి



**నమస్తే భారత్ :-తొర్రూరు:**మన దేశంలో మంగళవారం జరిగిన ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో చెల్లని ఓటు వేసిన 15 మంది ఎంపీల పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దుచేసి అనర్హులుగా ప్రకటించాలని సామాజికవేత్త, సాహితీవేత్త దొనికెన కుమారస్వామి అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ తమ నియోజకవర్గాల్లోని ప్రజా సమస్యలపై పార్లమెంటులో విశేషంగా చర్చించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలంటే జాతీయ అంతర్జాతీయ విషయాలపై ఎంపీలకు పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు.అలాంటిది తమ ప్రాథమిక హక్కు అయిన ఓటు వేయడంలో ఎన్నో ఏళ్లుగా అనుభవం ఉన్న ఎంపీలే చెల్లని ఓటు వేయడం క్షమించరాని అంశమని దుయ్యబట్టారు. ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నో విధాలుగా ఓటర్లకు ఓటు వేయమని అడిగి ఓటు వేయించుకొని గెలిచి పార్లమెంటులో ఎంపీగా మాత్రం చెల్లని ఓటు వేయడం సిగ్గుచేటు అన్నారు. సరైన ఓటు వేసి కనీస అవగాహన లేకుండా చెల్లని ఓటు వేసిన 15 మంది ఎంపీలు పార్లమెంట్లో ఉండే అర్హత లేకుండా వారి సభ్యత్వానికి రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# దేవాలయ నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూత



**నమస్తే భారత్ సెప్టెంబర్ 10 తలకొండ పల్లి:**నాగర్ కర్నూలు జిల్లా చారకొండ మండలం జేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణం కోసం ఉప్పల చారి టబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ అండగా నిలిచారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు, యువత బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, తలకొండ పల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ని ఇటీవల మర్యాద పూర్వకంగా కలిసి దేవాలయ నిర్మాణం కోసం మీ సహాయ సహకారాలు అందిం చాలని కోరారు. వెంటనే స్పందించిన ఉప్పల వెంకటేష్. తన ట్రస్టు ద్వారా దేవాలయ నిర్మాణానికి సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా యొక్క దేవాలయ నిర్మాణానికి సహకరించిన తలకొండ పల్లి మాజీ జెడ్పీటీసీ. బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కు ధన్యవాదాలు తెలియజేసశారు. రానున్న రోజుల్లో దేవాలయ నిర్మాణ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఉప్పల వెంకటేష్ చెప్పినట్లు వారు తెలిపా రు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, వెంకటయ్య, శేఖర్, రమేష్, పరుశురాం, నరేందర్ తదితరులు పాల్గొ న్నారు.

# రజాకార్లను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ

**చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఘన నివాళి**



**నమస్తే భారత్ సెప్టెంబర్ 10 తలకొండపల్లి :**నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరిస్తూ రజాకారుల మూకమీద పోరాటం చేసి వీర వనితగా, సాయుధ రైతాంగ పోరాట యోధురాలుగా, చైతన్యానికి ప్రత్యేకగా నిలిచిన చాకలి ఐలమ్మ బడుగు వర్గాల లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేణు రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలోని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేణు రెడ్డి మాట్లాడుతూ దొరల గుండెల్లో సింహస్వప్నమై నిలిచి సమరం సాగించిన ఆమె మహనీయురాలని కొనియాడారు. పట్టు చీరలు, బంగారు నగలు, కిరీటాలు పెట్టుకొని దొరసాని రూపంలో ఉన్న తల్లి ఎప్పటికీ తెలంగాణ తల్లి కాదు అని, దొరలను గడిల నుంచి పరుగులు పెట్టించిన చాకలి ఐలమ్మే నిజమైన తెలంగాణ తల్లి అని అన్నారు. రజకులు రాయితీల కోసమో, సబ్సిడీల కోసం పరితపించకుండా రాజ్యాధికారంలో భాగస్వామ్యులు అయినప్పుడే చాకలి ఐలమ్మకు ఘనమైన నివాళి దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, దశరత్, సాయిలు, బిక్షపతి, చెన్నయ్య, శ్రీను, శివుడు, మహేష్, మహేష్, శివప్రసాద్, లింగం, అంజి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెగువకు మారుపేరు చిట్యాల ఐలమ్మ

**మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య**



**నమస్తే భారత్ సెప్టెంబర్ 10. కల్వకుర్తి :**తెలంగాణ రైతంగా సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ సేవలు చిరస్మరణీయమని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. జిల్లెల్ల గ్రామ రజక సంఘం అధ్యక్షులు ఎముక రవి ఆధ్వర్యంలో ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి వేడుకలకు సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ పి. పాండు గౌడ్, సెక్రెటరీ తిరుపతి గౌడ్,మాజీ వార్డ్ మెంబర్ కె.రవి గౌడ్, జి.పాండు రంగారెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ బాల్ జంగయ్య హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య మాట్లాడుతూ భూమి, భుక్తి విముక్తి కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసిన యోధురాలు అన్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి మహిళా చైతన్యానికి ఆమె దిక్సూచి అని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ముక్కవోని ధైర్యంతో నడిపించి ,బడుగు బలహీన వర్గాలలో ఐక్యతను, చైతన్యాన్ని నింపిన మహనీయురాలన్నారు. జమీందార్, దేశ్ముఖ్ పెట్టుబడుదారులను తరిమికొట్టి దున్నేవాడిదే భూమి అని గొంతెత్తి చాటిందన్నారు. ఆమె ఆశయ సాధన,లక్ష్యం నేటి యువతకు ఆదర్శప్రాయమని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మెంబర్లు జి.మహేందర్ స్థానిక నాయకులు ముత్యాల రమేష్, చి. మల్లయ్య , బీరయ్య, సాయి, పి. శ్రీశైలం, సత్యనారాయణ, సత్తయ్య, నాగరాజు,శ్రీను , రజక సంఘం నాయకులు ఎ.గణేష్ , ఎ.మల్లికార్జున్, ఏ .ఈదమయ్య, ఏ.రామకృష్ణ, పి.వెంకటేష్,పి. రామ స్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య నేర్పిన గురువును జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరవకూడదు

**ఉపాధ్యాయులకు శాలవ పూలమాలతో సన్మానం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్**







**నమస్తే భారత్ సెప్టెంబర్ 10 తలకొండ పల్లి :** విద్య నేర్పిన గురువును జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరవకూడదు, విద్యార్థులను జీవితాల్లో వెలుగును నింపే ఉపాధ్యాయులు అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయుల దినోత్సవాని ప్రధానోపాధ్యాయురాలు డా, నసీం సుల్తానా అధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా పూలమాలలతో శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్ధమయ్యేందుకు భోధనోపకరణాలు చాలా ఉపయోగపడతాయన్నారు. సమాజంలో అత్యంత గౌరవప్రదమైనది అందరి మన్ననలు పొందేది ఉపాధ్యాయ ఉద్యోగమేనని అన్నారు.పిల్లల బంగారు భవిష్యత్తు బడుల్లోనే రూపుదిద్దుకుంటుందని తెలిపారు.ప్రస్తుతం మండలంలో ఎక్కువ మంది కొత్త ఉపాధ్యాయులే ఉన్నారని వారందరూ ఎంతో ఉత్సాహంగా తమ తమ విధులను నిర్వర్తిస్తున్నారని కొత్తగా వచ్చిన టీచర్లకు కితాబిచ్చారు, ఉపాధ్యాయులు క్రొవ్వొత్తులాంటి వారని, తను కరుగుతూ విద్యార్థి జీవితాల్లో వెలుగును నింపే పవిత్రమైన వృత్తిలో కొనసాగుతు విద్యార్థులకు శ్రద్ధగా బోధించాలని సూచించారు,విద్యతోనే ప్రతి ఒక్కరూ రాణించటం జరుగుతుందని. విద్య నేర్పిన గురువును జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరవకూడదని ఆయన కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జడ్పీ మాజీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, బిజెపి నాయకులు శేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కేశవులు, శేఖర్ వెంకటరెడ్డి, వెంకటరమణారెడ్డి, శ్రీదేవి, ప్రసూన, పూర్ణమా ఆదర్శరావు, చంద్రకళ నాగజ్యోతి,అనితా, శోభారాణి, బాలక్రిష్ణ, లావణ్య, హాక్రిష్ణ విద్యర్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహా సభలను జయప్రదం చేయాలి

**ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్**

**ఆమనగల్ లో జిల్లా మహా సభల కర పత్రం ఆవిష్కరణ**



**నమస్తే భారత్ సెప్టెంబర్ 10 తలకొండ పల్లి :**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా 3వ మహా సభలను జయప్రదం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ అన్నారు. బుధవారం ఆమన గల్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు జిల్లా మహా సభల కర పత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీడబ్ల్యూజే ఫెడరేషన్ ముందుకు సాగుతుందని అన్నారు. ఈనెల 26వ తేదీన కందుకూరు మండల కేంద్రములోని శుభం గార్డెన్ లో శుక్రవారం ఉదయం ప్రారంభమైయ్యే సమావేశంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు మస్న ఆనంద్, జిల్లా నాయకులు కోట్ల వెంకటేష్, ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్, గౌరవ అధ్యక్షులు రాచాలపల్లి నర్సింహ, సమన్వయ కమిటీ అధ్యక్షులు యూనుస్, నాయకులు చప్పిడి తిరుపతి, తూర్పు శ్రీను, ఇమ్రాన్, రాజు, గిరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ఎంతో అవసరం : రోటరీ క్లబ్ అధ్యక్షులు డా. ఆనందరాజు






**నమస్తే భారత్, పాలకొల్లు, సెప్టెంబర్ 10 :** గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ఎంతో అవసరం అని పాలకొల్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ కోసూరి రామకృష్ణ ఆనందరాజు సూచించారు. లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఎం. నవ్య జీవన్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు అన్ని రకముల పరీక్షలు చేసి సూచనలు సలహాలు తెలియజేశారు. రోటరీ క్లబ్ పాలకొల్లు అధ్యక్షులు కోసూరి రామకృష్ణ ఆనందరాజు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రతినెల బరువు మరియు ఇతర పరీక్షలు చేయించుకుని. బిడ్డ ఎదుగుదలకు పోషకాహారం తీసుకోవడం ఎంతైనా అవసరమని, రక్తహీనతకు గురికాకుండా ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని తెలియజేశారు.35 మంది గర్భిణీ స్త్రీలకు పోషకాహారం కిట్లు, పెరుగు అన్నం బాక్సులు అందించడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.మాతా శిశు సంరక్షణ కార్డు పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి దినేష్. పాలకొల్లు రోటరీ క్లబ్ కార్యదర్శి పోతాబత్తుల సత్యనారాయణ, చార్టెడ్ అకౌంటెంట్ సురేష్, ట్రెజరర్ గన్నాబత్తుల శ్రీనివాస్, పి హెచ్ ఎన్. పి. ఎలిజిబెత్, సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు, స్టాఫ్ నర్సులు ముత్యవల్లి, సౌజన్య, సూపర్వైజర్ ఎస్ కె అమలేశ్వర్రావు, ఎల్టి ప్రసాద్, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల అభివృద్ధికి సొంత ఆదాయ వనరులు కీలకం

**రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ్మ రెడ్డి(ఎల్ ఎన్ రెడ్డి)**





**నమస్తే భారత్ సెప్టెంబర్ 10 తలకొండ పల్లి :**గ్రామపంచాయతీల అభివృద్ధి సొంత ఆదాయ వనరులపై ఆధారపడి ఉంటుందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి(ఎల్ ఎన్ రెడ్డి) అన్నారు.జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శాఖ,రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో ఎస్.కె రావ్ ఆడిటోరియంలో 19 రాష్ట్రాలకు చెందిన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ పంచాయతీరాజ్ సీనియర్ కన్సల్టెంట్స్ తో ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ లో లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి పాల్గొన్నారు .తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ద్వారా గ్రామపంచాయతీకి ఉన్న వివిధ అధికారాలు, వినియోగాల గురించి వివరించినట్లు తెలిపారు.గ్రామపంచాయతీ ద్వారా సొంత ఆదాయ వనరుల పెంపులో భాగంగా ఇంటి పన్ను,వినోదపు పన్ను,వారాంతపు సంత,వృత్తి వ్యాపార లైసెన్సుల మంజూరి ద్వారా వచ్చె వివిధ ఆదాయ వనరుల వివరాలు మరియు పన్నుల వసూలుకు తీసుకున్న జాగ్రత్తల గురించి వివరించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 64 మంది సీనియర్ కన్సల్టెంట్లు పాల్గొన్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీల అభివృద్ధిలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధుల భాగస్వామ్యంతో పాటు సొంత ఆదాయ వనరుల కూర్పు కూడా చాలా ముఖ్యమని తెలిపినట్లు అన్నారు.అదేవిధంగా గ్రామపంచాయతీల అభివృద్ధి పాలకవర్గం సమిష్టి కృషి మరియు ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని అన్నారు.తెలంగాణలో తాజా మాజీ సర్పంచులు చేసిన అభివృద్ధికి దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందని తదనుగుణంగానే రాష్ట్రానికి ఎన్నో జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు ప్రొఫెసర్లు దిలీప్ కుమార్ పాల్, అంజన్ కుమార్ బాంజియా,అన్నా దొర్రై,అజిత్ కుమార్,ఆశాలత,ఉపేందర్ మరియు శ్రీనగర్,జమ్మూకాశ్మీర్, జార?ండ్,ఉత్తరప్రదేశ్, తమిళనాడు,చత్తీస్గఢ్ వివిధ రాష్ట్రాల కన్సల్టెంట్లు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా బిజెపి నాయకులు



**నమస్తే భారత్ సెప్టెంబర్ 10 తలకొండ పల్లి :**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం.ఆచారి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో తలకొండ పల్లి మండల కేంద్రంలో గత వారం రోజుల కిందట ఎర్ర లక్ష్మమ్మ మరణించడం జరిగింది ఆవిషయం తెలుసుకున్న మాజీ జాతీయ బీసీ కమిషనర్ మెంబర్ తల్లోజి ఆచారి పిలుపు మేరకు. శానమోని పాండు 50. కిలోల బియ్యం బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లల్లిత జ్యోతయ్య. తలకొండ పల్లి బిజెపి నాయకులు శానమోని పాండు పడకల్ నరసింహ పుట్ట లక్ష్మయ్య.మాజీ ఎంపిటీసీ పెరుమళ్ళ రాజు మాజీ ఉప సర్పంచ్ పద్మ అనిల్. కటికల శ్రీశైలం. మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పసునూరి హరికాంత్ అశ్వ నరసింహ. అశ్వ ప్రహ్లద్. శీను. శేషు. మహేష్ కుమార్. శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు

# రైతు సమస్యలపై నర్వ మండల BJP మెరుపు ధర్నా





**నర్వ మండలం / నమస్తే భారత్ :**ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చి రైతులకు ఇచ్చిన సన్నలకు 500 బోనస్.రైతులకు 2 లక్షల రుణమాఫీ.యూరియా కొరతపై.రాష్ట్ర ప్రభుత్వం ను బీజేపీ నాయకులు నిలదీశారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గతంలో నర్వ మండలంలోనీ రైతులకు 2,000 వేల మెట్రిక్ టన్నులే సరిపోతుండే అలాంటిది అధికారిక లెక్కల ప్రకారం వాన కాలంలో ఇప్పటికే 4,000 మెట్రిక్ టన్నుల యూరియా మన నర్వ మండలంకు కేటాయించిన ఇంకా రైతులకు యూరియా కొరత ఎందుకు వేధిస్తుంది అని రాష్ట్ర ప్రభుత్వం ను ప్రశ్నించారు.2 లక్షల రుణమాఫీ ఎంత మంది రైతులకు అమలు చేశారు లెక్కలు చెప్పాలని.500 రూపాయల బోనస్ పైసలు ఇస్తారా.బోగస్ మాటలతో కాలం వెళ్లదీస్తారా.ఇందిరమ్మ ఇళ్లు అంటూ ప్రొసీడింగ్స్ ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదు.మండలంలో ఎన్ని ఇల్లుకు బిల్లులు చెల్లించారో ఎన్ని ఇళ్లకు ఉచిత ఇసుక ఇచ్చారో.ఎన్ని ఇళ్లకు సికు, సిమెంటు తక్కువ ధరకు అందించారో,లెక్కలు చెప్పాలని నిలదీశారు.రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో రైతులు మీకు సరైన బుద్ధి చెప్తారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి హెచ్చరించారు.ప్రభుత్వ అధికారులకు.రేషన్ డీలర్లకు బీజేపీ మండల అధ్యక్షులు విజ్ఞప్తి.ప్రభుత్వ కార్యాలయంలో అధికార పార్టీ నాయకుల మాటలు వింటూ ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని ప్రభుత్వం పథకాలు హర్హులైన పేదలకు అందించాలని.లేకుంటే మీ పై జిల్లా స్థాయి అధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.నర్వ మండలంలోని రేషన్ డీలర్ల మీ షాపులలో మన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఫోటో తప్పనిసరిగా పెట్టాలని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు రేషన్ డీలర్లు గౌరవించాలి.6 కిలోల బియ్యం కోటలో కేంద్ర ప్రభుత్వ వాటా 5 కిలోలు ఇస్తున్నందున ప్రజలకు ఈ విషయం చేరవేయాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో పసుల నీరజ్ కుమార్ గారు.., మాజీ సర్పంచ్ సంధ్య ఆంజనేయులు గారు.మాజీ సర్పంచ్ వేంకటేశ్వర్ రావు,లావణ్య,మల్ రెడ్డి సురేందర్ ,రిటైర్డ్ టీచర్స్, భాస్కర్ రెడ్డి రాజేందర్ కుమార్, ప్రధాన కార్యదర్శి విజయ్ రామ్, యాదవ రెడ్డి,రాంపూర్ నరసింహ మరియు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు.మోర్చాల అధ్యక్షులు బీజేవైఎం నాయకులు.బీజేపీ సీనియర్ నాయకులు బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొనీ ఇట్టి కార్యక్రమంను విజయవంతం చేశారు.

# ఘనంగా పెద్దతూప్ర గ్రామంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు

**భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనితకు ఘన నివాళులు**
**శంషాబాద్ మాజీ ఎంపీపి దుద్యాల జయమ్మ శ్రీనివాస్**





**నమస్తే భారత్, రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10.**తెలంగాణ ప్రజల పోరాట చరిత్రలో స్ఫూర్తిదాయక స్థానం సంపాదించిన వీరవనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం శంషాబాద్ మండలం పెద్దతూప్ర గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మండల ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ ప్రత్యేక అతిథిగా హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఎంపిపి జయమ్మ మాట్లాడుతూ "భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం ప్రతి మహిళకు, ప్రతి తెలంగాణవాడికి స్ఫూర్తి. ఐలమ్మ చూపిన ధైర్యమే ఈరోజు మన సమాజంలో సమానత్వానికి పునాది" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు బి లక్ష్మయ్య మాట్లాడుతూ – "ఐలమ్మ పోరాటం వల్లే బలహీన వర్గాలు తమ హక్కుల కోసం ఎదిరించే ధైర్యం సంపాదించాయి. ఆమె నిజమైన తెలంగాణ కూతురు" అని అన్నారు. సీనియర్ నాయకుడు డి నరసింహా మాట్లాడుతూ "ఇలాంటి వర్ధంతి కార్యక్రమాలు యువతలో చైతన్యం నింపుతాయి. ఐలమ్మ ఆత్మవిశ్వాసం తరతరాలకు మార్గదర్శి" అని తెలిపారు.కార్యక్రమంలో డి రాజు, డి అంజయ్య, డి గౌతమ్, డి నరేష్, డి శేఖర్, డి కుమార్, ఎన్ చెన్నకేశవ్, ఎన్ మహేష్, ఎం రాములు, ఎండి ఆజం, బి ఆంజనేయులు, డి నారాయణ, సిద్ధార్థ్, డి మహిపాల్, డి విష్ణుచైతన్య, డి సాయిబాబా, జీ వంశీ, డి రమేష్, డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

# గ్రావిటీ ద్వారా నీళ్ల తరలింపు సాధ్యం కాదు



**హైదరాబాద్ :** కాళేశ్వరంలో భాగమైన తుమ్మిడిహట్టి నుంచి ఎత్తిపోతల జరగాల్సిందే.. గ్రావిటీ ద్వారా నీళ్ల తరలింపు సాధ్యం కాదు అని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు కె .వాసుదేవ రెడ్డి, సతీష్ రెడ్డితో కలిసి వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు.రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జల సౌధలో జరిగిన సమీక్షలో ఓ మంచి మాట చెప్పారు. వానా కాలం ముగియగానే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌లకు మరమ్మత్తులు చేయిస్తామని ఉత్తమ్ ప్రకటించారు. మేము మొదట్నుంచి మరమ్మత్తుల్లో ఆలస్యం ఎంత మాత్రం వద్దని చెబుతూనే ఉన్నాం. మేడిగడ్డ బ్యారేజ్‌కే మరమ్మత్తులు అవసరముంటాయి. అన్నారం, సుందిళ్లకు అవసరం ఉండకపోవచ్చు. ఒక వేళ ఉన్నా ఇబ్బందేమీ ఉండదు. తుమ్మిడిహట్టి దగ్గర నుంచి నీళ్లు ఎత్తిపోయాలంటే రెండు చోట్ల లిఫ్ట్‌లు అవసరం అని వినోద్ కుమార్ పేర్కొన్నారు.152 మీటర్ల ఎత్తున గోదావరి జలాల తరలింపునకు మహారాష్ట్ర అంగీకరించే ప్రసక్తే లేదు. ఏపీ, మహారాష్ట్ర, ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నా 152 మీటర్ల ఒప్పందాన్ని సాధించలేక పోయారు. ఇప్పుడు ఫడ్నవీస్ మహారాష్ట్ర సీఎంగా ఉన్నారు. ముంపు ఎక్కువుంటుందని ఆయన 152 మీటర్లకు అస్సలు ఒప్పుకోవడం లేదు. ప్రాజెక్టులకు ఏం జరిగినా భాధ్యత ఓనర్‌దే అని ఎన్డీఎస్ఏ చట్టంలోనే ఉంది అని వినోద్ కుమార్ గుర్తు చేశారు.కమిషన్ రిపోర్టుపై అసెంబ్లీలో చర్చ చేశారు. మేడిగడ్డ మూడు పిల్లర్లు మాత్రమే కుంగాయి.. అన్నారం, సుందిళ్ళకు ఏం కాలేదు.తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీళ్లు తీసుకువస్తే చాలా మంచిది. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీళ్లు తేవాలన్నా లిఫ్ట్ చేయాల్సిందే. సీఎం రేవంత్ రెడ్డి లిఫ్ట్ చేయాల్సిన అవసరం లేదని అంటున్నారు. 152 మీటర్ల ఎత్తులో తుమ్మిడిహట్టి దగ్గరప్రాజెక్టు అసాధ్యం. కేంద్రంలో, మహారాష్ట్రలో, ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సాధ్యం కాలేదు. ఇప్పటికైనా మూడు బ్యారేజీలు రిపేర్ చేపించండి. ఉమ్మడి కరీంనగర్, మెదక్, వరంగల్, నిజామాబాద్ జిల్లాల రైతులకు యాసంగి పంటకు నీళ్లు ఇవ్వండి. మేడిగడ్డ పిల్లర్లు రిపేర్ చేస్తామని ప్రభుత్వం చెప్పడాన్ని మేము స్వాగతిస్తున్నాం. ఉత్తర తెలంగాణ జిల్లాల రైతులు ఇబ్బందులు పడకుండా చూడండి అని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

# తగ్గనున్న సిమెంట్, స్టీల్ ధరలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అ'ధన'పు భరోసా




**హైదరాబాద్:**ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు ఒకే విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. ఒక్కో ఇంటికి 180 బస్తాల వరకు సిమెంట్, 1500 కిలోల స్టీలు అవసరమని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం సిమెంట్ బస్తా ధర మార్కెట్‌లో రూ.350 వరకు ఉంది. స్టీలు టన్నుకు రూ.5500 నుంచి 5700 వరకు అమ్ముతున్నారు. ఈ సామగ్రిని 28 శాతం జీఎస్టీతో(గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్) ఈ నెల 21 వరకు విక్రయించనున్నారు. ఆ తర్వాత నుంచి పది శాతం జీఎస్టీ తగ్గుతుంది. దీంతో సిమెంట్?పై రూ.35 వరకు(బస్తాపై), స్టీలుకు టన్నుకు రూ.550ల వరకు ఆదా అవుతుంది. ఈ విధంగా ఇంటి నిర్మాణం పూర్తయ్యేవరకు రూ.7 వేల వరకు లబ్ధిదారుడుకు మిగులుతుంది. ఇదిలా ఉండగా ఇప్పటికీ ఇంటి నిర్మాణాలు ప్రారంభించని వారు వేగంగా పనులు మొదలుపెట్టాల్సి ఉంది.వేధిస్తున్న ఇసుక సమస్య : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇసుకను ఇస్తున్నప్పటికీ లభించక లబ్ధిదారులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. స్థానికంగా వాగుల్లో ఉన్నటువంటి ఇసుకను ఇప్పటికే కొందరు ఊడ్చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెక్‌డ్యాంలు, వాగుల్లోకి ఇసుక మళ్లీ వచ్చింది. ఆయా వనరుల్లో నీరు ఉండడం వల్ల ఇసుకను తీసుకోవడానికి అవకాశం లేదు. మరో 20 రోజుల తర్వాత మాత్రమే తీసుకోవడానికి వీలుంటుంది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముందునుంచే జాగ్రత్త పడాలి. లేదంటే మళ్లీ వాగుల్లోని ఇసుక దళారుల పాలయ్యే అవకాశం ఉంది.కేంద్రం జీఎస్టీ(వస్తుసేవల పన్ను)ని ఇటీవల సవరించింది. సిమెంట్, స్టీలుపై ఉన్నటువంటి 28 శాతం జీఎస్టీని 18 శాతానికి కుదించింది. ఈ సామగ్రిని ఉపయోగించి ఇందిరమ్మ ఇళ్లను నిర్మాణం చేపడుతున్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల ఒక్కో ఇంటిపై కనీసం రూ.10-15 వేలు ఆదా కానున్నాయి. కామారెడ్డి జిల్లాకు సంబంధించి ఈ ఏడాది 12,090 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అందులో 11,883 ఇళ్లను మంజూరు చేయగా.. సుమారు 6 వేల ఇళ్లకు ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. మిగతా వారు వివిధ రకాల కారణాల వల్ల ప్రారంభించలేదు. అందులో సిమెంట్, స్టీలు ధరల ప్రభావం కూడా ఉంది.అర్హుల గుర్తింపు ప్రక్రియ : గత నెలలో కురిసిన భారీ వర్షాలకు కారణంగా కామారెడ్డి జిల్లావ్యాప్తంగా 1500 ఇళ్లు పాక్షికంగా కూలిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం వారికి కొంత పరిహారాన్ని ప్రకటించింది. ఇటీవల జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఇళ్లు ధ్వంసమైన వారిలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను ఆదేశించారు. దీంతో అధికారులు అర్హులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు స్వశక్తి సంఘాలతో రుణాలు : ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మాణాలు మరింత వేగంగా పూర్తి చేసుకునేందుకు సెర్ప్ సంస్థ ద్వారా పలు జిల్లాల్లో ప్రత్యేక రుణాలను అందిస్తున్నారు. ఇప్పటికే దీనిపై లబ్ధిదారులకు అధికారులు అవగాహన కూడా కల్పిస్తున్నారు. ఎస్‌హెచ్‌జీల తీర్మానం మేరకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, గ్రామైక్య సంఘాల

# సంచార విముక్త జాతుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్**





**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్ 10**హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన సంచార విముక్త జాతుల సమ్మేళనంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.అత్యంత వెనకబడిన కులాలకు సైతం అన్ని వర్గాలతో సమ ప్రాధాన్యం కల్పించడానికి బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఎంబీసీ కార్పొరేషన్ సంచార జాతుల విముక్తి దినోత్సవాన్ని రవీంద్రభారతిలో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ,పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్,ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపాటి జైపాల్ మాజీ ఐఏఎస్ చిరంజీవి , బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమయాదేవి,బీసీ సంక్షేమశాఖ అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులు -

**ఎమ్మెల్యేల చేతుల మీదుగారజక భవనం ప్రారంభం**
**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**నమస్తే భారత్ , రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10.**తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఈరోజు రాజేంద్రనగర్ నియోజకవర్గం, హైదర్‌గూడలోని ఐలమ్మ విగ్రహానికి రాజేంద్రనగర్ శాసనసభ్యులు శ్రీ ప్రకాష్ గౌడ్, షాద్‌నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ గారు అత్తాపూర్ కార్పొరేటర్ మొంద్రా. సంగీత గారి తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనియాడారు. అనంతరం, రాజేంద్రనగర్ మున్సిపల్ నిధులతో నిర్మించిన నూతన రజక భవనాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ గారు అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రజక సంఘం సభ్యులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపదలో అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**నమస్తే భారత్ సెప్టెంబర్ 10 తలకొండ పల్లి :**చుక్కపూర్ గ్రామానికి చెందిన కాలూరి రాములు గత వారం రోజుల కిందట పరమపదించిన విషయం చుక్కపూర్ బిఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మలేష్ ద్వారా తెలుసు కొన్ని వారి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండ పల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉపల వెంకటేష్ 3000 వేల రూపాయలు మరియు ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ మరియు చుక్కాపూర్ ఎంపీటీసీ మాజీ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి 3000 వేల రూపాయలు ఆర్థిక సాయం గ్రామ కమిటీ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమం చుక్కపూర్ రైతు గ్రామ కమిటీ అధ్యక్షులు గుమకొండా మల్లా రెడ్డి,చుక్కపూర్ గ్రామ బిఆర్ ఎస్ పార్టీ ఉప అధ్యక్షులు కాలూరి మలేష్ ,బాలయ్య,బాలేష్, మలేష్,కృష్ణ, వీరయా,శ్రీను, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టు తీర్పును సవాల్ చేయనున్న టీజీపీఎస్సీ

**హైదరాబాద్:** గ్రూప్-1 మెయిన్స్ పై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. గ్రూప్ 1 మెయిన్స్ మెరిట్ లిస్ట్‌ను రద్దు చేస్తూ జస్టిస్ నామావరపు రాజేశ్వరరావు ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఈ విషయంపై హైకోర్టు తీర్పును తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(సవాల్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈరోజు మధ్యాహ్నం కమిషన్ కీలక సమావేశమై న్యాయప రమైన అంశాలు చర్చించాక తుది నిర్ణయం తీసుకోనుందని వార్తలు వినిపిస్తున్నాయి. అవసరమైతే సుప్రీంకోర్టుకు కూడా వెళ్లే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం.కాగా, ఏప్రిల్ నెలలో టీజీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను ప్రకటించింది. అయితే, మ్యూలంకనంలో అవకతవకలు జరిగాయని కొంతమంది అభ్యర్థులు ఆరోపిస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంపై విచారించిన న్యాయస్థానం అభ్యర్థుల వాదనలతో ఏకీభవించి మెయిన్స్ మెరిట్ లిస్ట్‌ను రద్దు చేయాలని సంచలన తీర్పు వెల్లడించింది. పేపర్లు రీ వాల్యుయేషన్ చేయాలని కుదరకపోతే మెయిన్స్ మరోసారి నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే టీజీపీఎస్సీ హైకోర్టు తీర్పును సవాల్ చేయనున్నట్లు తెలుస్తోంది.

# కోట్లు వసూలు చేసిన డాక్టర్ నమ్రత బ్యాచ్

**హైదరాబాద్:** సృష్టి ఫెర్టిలిటీ కేసులో సెంట్రల్ క్రిమినల్ సర్వీస్ (సిసిఎస్) పోలీసులు కొనసాగిస్తున్న విచారణలో కీలకమైన సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో నమ్రతను ఒకరోజు కస్టడీకి తీసుకొని విచారించినట్లు అధికారులు తెలిపారు. ఏజెంట్ల నియామకం, శిశువుల కొనుగోలు, ఈ కార్యకలాపాలకు సహకరించిన అనేక డాక్టర్ల వివరాలను సేకరిస్తున్నారు.పదేళ్ల పాటు సరోగసి ముసుగులో డాక్టర్ నమ్రత బ్యాచ్ కోట్లు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ ప్రాంతాలకు సరోగసి కోసం వచ్చే దంపతుల వివరాలను వేరువేరు రికార్డులుగా నమ్రత మెయింటైన్ చేసినట్లు దర్యాప్తు బృందం తెలిపింది.అంతేకాకుండా, నగదు లావాదేవీలకు సంబంధించిన బ్యాంకు ఖాతాలను నమ్రత తనకు పనిచేసే సిబ్బంది పేరుతో ఉపయోగించినట్లు పోలీసులు గుర్తించారు.ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా అక్రమ లావాదేవీలు నిర్వహించినట్లు అంచనా వేస్తున్నారు. ఈ వివరాల నేపథ్యంలో, నమ్రతను మరొకసారి కస్టడీకి తీసుకుని విచారణ చేపట్టే అవకాశం ఉన్నట్లు సిసిఎస్ అధికారులు వెల్లడించారు. సృష్టి ఫెర్టిలిటీ కేసు సంచలనంగా మారడంతో ప్రభుత్వం, పోలీసులు ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుని పూర్తి స్థాయిలో విచారణ కొనసాగిస్తున్నారు.

# బాలికపై అత్యాచారయత్నం నిందితుడిపై పోక్సో కేసు నమోదు

**నల్లగొండ సిటీ, సెప్టెంబర్ 10 :**దళిత బాలికపై అత్యాచార యత్నం కేసులో పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటన నల్లగొండ జిల్లా కనగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. కనగల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్‌పై అదే గ్రామానికి చెందిన సుఖేందర్ అనే యువకుడు ఈ నెల 5న అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. గణేష్ నిమజ్జనోత్సవం చూడడానికి వచ్చిన బాలికకు సైగ చేసి తన నెంబర్ చెప్పి

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 96
Thursday,september,11,2025
గురువారం,
సెప్టెంబర్ 11, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


## ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఫైర్ జగన్ అసలు నీకు సిగ్గుందా



**అనంతపురం:** 'ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే.. అసెంబ్లీకి వస్తానంటున్న నీకు సిగ్గుందా..?' అంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఫైర య్యారు. ఆయన మంగళవారం నగరం లోని ఎమ్మెల్యే అమిలినేని సురేం ద్రబాబు ఇంటి వద్ద మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష హోదా అడుక్కునేది కాదనీ, ప్రజలు ఇచ్చేదన్నారు. చంద్రబాబునాయుడు ఇచ్చేది కాదన్నారు. ప్రస్తుతం డైరెక్టర్ పోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రిని అడిగి అయినా.. జగన్‌కు కావాలంటే ఆ పోస్టు ఇప్పిస్తామంటూ రాజు ఎద్దేవా చేశారు. ఇప్పటికే అన్నీ ఫిల్ చేశామనీ, జగన్ దరఖాస్తు చేసుకుంటే డైరెక్టర్ పోస్టు ఇస్తామన్నారు. రాయలసీమ గడ్డపైనే పుట్టి ఉండుంటే... జగన్ అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. జగన్ ఆత్మగౌరవానికి ఏమాత్రం భంగం కలిగించమనీ, దమ్ము, ధైర్యం ఉంటే... అసెంబ్లీకి రావాలన్నారు. టీడీపీ, కూటమి ప్రభుత్వం, సూపర్ సిక్స్ పథకాలపై జగన్ ఎన్ని అబద్ధాలు చెప్పినా.. ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. మద్యం కేసులో ఎంతోమంది అనంతపురం జిల్లా నేతల పేర్లు కూడా వినిపిస్తున్నాయన్నారు. త్వరలో నిగ్గు తేలిస్తే... జిల్లాకు పట్టిన దరిద్రం పోతుందన్నారు.

## జగన్‌ను తిడితే పదవులు వస్తాయని పోటీ పడుతున్నారు




**అమరావతి:** జగన్ ప్రభుత్వం మీద విమర్శలు చేయడం ద్వారా పదవులు వస్తాయని పలువురు నేతలు పోటీ పడి మరీ నోరు పారేసుకుంటున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. జగన్ కాలిగోటికి సరిపోని వారు కూడా ఆయన్ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి విమర్శల స్థాయి గుర్తించాల్సిన ఉందని పేర్కొన్నారు. నెల్లూరులో కాకాణి గోవర్ధన్ మీడియాతో మాట్లాడుతూ.. ఏపీ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వంపై రైతులు ఎంత వ్యతిరేకంగా ఉన్నారో ఏపీ సీఎం చంద్రబాబుకు వైసీపీ నిరసనతో అర్థమైందని అన్నారు. ఇటీవల జరిగిన రైతు ఉద్యమాన్ని ప్రభుత్వం పోలీసులు అడ్డంపెట్టి నీరుగార్చాలని చూసిందని తెలిపారు. ప్రతిచోట నోటీసులు జారీ చేయడం, హౌస్ అరెస్టులు విధించడం, కేవలం 15 మందితోనే ర్యాలీ నిర్వహించాలన్న నియమాలను కఠినంగా అమలు చేయడం ద్వారా నిరసనకు అడ్డంకులు వేయాలని ప్రయత్నించారని విమర్శించారు. అంతటితో ఆగకుండా అర్ధరాత్రి 1.29 గంటలకు వాట్సాప్ ద్వారా మొబైల్‌కు నోటీసులు పంపించారని అన్నారురైతు సమస్యలపై దృష్టి పెట్టకపోవడం, ప్రభుత్వ బాధ్యతల్లో లోపమని కాకాణి అన్నారు. నెల్లూరు జిల్లాలో అక్రమంగా గ్రావెల్ మైనింగ్, భూ కబ్జాలు మితిమీరిపోతున్నాయని మండిపడ్డారు. ఏపీఐఐసీ భూములను అక్రమంగా కబ్జా చేసి సిలికాన్ తవ్వకాలను చేపడుతున్నారని అన్నారు.

## పూర్వ జన్మ సుకృతం అందుకే



**తిరుమల, సెప్టెంబర్ 10:** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు ఆయన అలిపిరి మార్గంలో కాలినడకన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల చేరుకుని.. ఆనంద నిలయం కొలువ తీరిన శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం అనిల్ కుమార్ సింఘాల్‌కు టీటీడీ అధికారులు తీర్థ ప్రసాదాలు అందించారు. వేద పండితులు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ.. తాను టీటీడీ ఈవోగా రెండో సారి బాధ్యతలు చేపట్టడం పూర్వ జన్మ సుకృతమని పేర్కొన్నారు. తనకు మరోసారి ఈవోగా పని చేసే అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడుకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈవోగా రెండోసారి బాధ్యతలు చేపట్టడంతో తనపై బాధ్యత మరింత పెరిగిందని స్పష్టం చేశారు. కాలినడకన తిరుమలకు వచ్చే సమయంలో భక్తుల నుంచి తాను ఫీడ్ బ్యాక్ తీసుకున్నట్లు వివరించారు. హిందూ ధర్మ ప్రచారాన్ని మరింత విస్తృత్తంగా నిర్వహిస్తామని చెప్పారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. టీటీడీలోని అన్ని విభాగాల సిబ్బంది చిత్త శుద్ధితో పని చేస్తూ.. భక్తులకు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన సేవలందిస్తున్నా..ఇంకా మార్పులు చేసి సేవలందించాల్సి ఉందన్నారు. తమకు అందుతున్న సేవల పట్ల టీటీడీకీ భక్తులు ఫీడ్ బ్యాక్ ఇస్తే.. వారీ సూచనల మేరకు మరింత మెరుగైన సేవలందిస్తామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు.

## పసుపు వనంగా అనంతపురం సభకు చేరుకున్న చంద్రబాబు, పవన్

**అనంతపురం:** జిల్లా కేంద్రంలో కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న సూపర్ సిక్స్ – సూపర్ హిట్ బహిరంగ సభకు భారీ ఎత్తున్న కూటమి శ్రేణులు తరలివస్తున్నారు. ఊరువాడా.. చిన్నా పెద్దా అని తేడా లేకుండా.. సభకు కదిలారు. భారీగా జనాలు చేరుకోవడంతో విజయోత్సవ సభ అశేష జనంతో కిక్కిరిసిపోయింది. సభ ప్రాంగణమంతా జన సముద్రంగా మారిపోయింది. మండుటెండను సైతం లెక్క చేయకుండా నడుస్తూ.. కూటమి శ్రేణులు సభకు చేరుకుంటున్నారు. అయితే.. ఇప్పటికే.. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి వారికి ఘన స్వాగతం పలికారు. సభకు దాదాపు 6 వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. సభకు 3.5 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. వందలాది బస్సులు, వేలాది కార్లలో జనం తరలివచ్చారు. ఎటు చూసినా పసుపు కండువాలతో సభా ప్రాంగణం అంతా పుసుపు వనంగా మారిపోయింది.

# చంద్రబాబు పై ధ్వజమెత్తిన జగన్



ఏపీలో కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా. అంటూ ప్రశ్నించారు. గత ఏడాదిగా ఏ పంటకూ గిట్టుబాటు ధర రావడం లేదన్నారు. ఉల్లి, టమాటా, చీని రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులు ఎన్నడూ రోడ్డెక్కలేదని జగన్ తెలిపారు. పాలన ప్రజల కోసమా.. దోపిడీదారుల కోసమా. 'ఏపీలో రైతులకు ఎరువులు అందట్లేదు. యూరియా కొరత తీవ్రంగా ఉంది. రైతుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేశాం. ప్రభుత్వం ఉందా..? లేదా..? అనే సందేహం కలుగుతోంది. దోచుకో, పంచుకో, తినుకో అన్నవిధంగా ప్రభుత్వ తీరు ఉంది. ప్రభుత్వం కనీస బాధ్యతను కూడా నిర్వర్తించడం లేదు. లాండ్ ఆర్డర్ మెయింటేన్ చెయ్యట్లేదు. ప్రజలు గొంతు విప్పే పరిస్థితి లేదు. రెడ్ బుక్ అంటూ ప్రజల గొంతు నొక్కుతున్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ లేవు. ఏపీ ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలో ఉంది. ప్రజలకు అందాల్సిన విద్య, వైద్యం, వ్యవసాయం.. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీకి గురవుతున్నాయి. కూటమి పాలన ప్రజల కోసమా.. లేక దోపిడీదారుల కోసమా.' అని జగన్ ప్రశ్నించారు.

కుప్పంలోనూ రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు'ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలివెళ్తున్నాయి. రైతుల కోసం పోరాడితే అర్ధరాత్రి నోటీసులు ఇచ్చారు. రైతుల కోసం పోరాటం చేయడం తప్పా. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. మీరు ఎరువుల స్కామ్ చేయకపోతే ఈ పరిస్థితి వచ్చేదా..? రెండు నెలలుగా రైతులు అవస్థలు పడుతున్నారు. అయినా ప్రభుత్వం పట్టనట్టుగా ఉంటోంది. ఇంత అధ్వానమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. సీఎం సొంత నియోజకవర్గం కుప్పంలోనూ రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు.రైతులు రోడ్డెక్కే పరిస్థితి ఎందుకొచ్చింది.మా ప్రభుత్వ హయాంలో ఎన్నడూ రైతులు రోడ్డెక్కలేదు. అప్పుడు లేని రైతు కష్టాలు ఇప్పుడు ఎందుకు వచ్చాయి. రైతులు రోడ్డెక్కే పరిస్థితి ఎందుకొచ్చింది..? మీరు ఎరువుల్ని అందించి ఉంటే, ఈ పరిస్థితి ఉండేదే కాదు. మేం రైతులకు మంచి చేయాలనుకున్నాం. అందుకే రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చూశాం. ఆర్‌బీకేలను గాలికొదిలేశారు. ఈ క్రాప్, పీఏసీలను నిర్వీర్యం చేశారు. పంట నష్టానికి ఇన్‌పుట్ సబ్సిడీ రావడం లేదు. రైతులకు సున్నా వడ్డీ పథకం ఆపేశారు. ఎరువులను టీడీపీ నేతలే పక్కదారి పట్టించారు. ఎరువుల కొరత సృష్టించి బ్లాక్‌లో అమ్ముకుంటున్నారు. బ్లాక్ మార్కెటింగ్‌పై ప్రభుత్వ చర్యలు లేవు' అని జగన్ అన్నారు.అవినీతికి పరాకాష్ట'సంపద సృష్టిస్తామని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు ప్రభుత్వ ఆస్తులను పప్పులు, బెల్లాలకు అమ్మేస్తున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయడం.. లెక్కలేనితనం, అవినీతికి పరాకాష్ట. ప్రభుత్వ కళాశాలలు, ఆస్పత్రులు ప్రభుత్వ బాధ్యత. మేము ఐదేళ్లలోనే ప్రతీ జిల్లాకూ ఓ ప్రభుత్వ ఆస్పత్రి తీసుకొచ్చాం. 2019 వరకూ చంద్రబాబు మూడుసార్లు సీఎంగా చేసినా.. ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ కట్టలేదు. సీఎం చంద్రబాబు ఏదైనా బావిలో దూకి చావాలి' అంటూ జగన్ ధ్వజమెత్తారు.

## సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం: సీఎం చంద్రబాబు




**అనంతపురం, సెప్టెంబర్ 10:** 2024 ఎన్నికలు చరిత్రను తిరిగరాశాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బుధవారం అనంతపురంలో ఏర్పాటు చేసిన సూపర్ సిక్స్ – సూపర్ హిట్ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఈ సభ రాజకీయాలు, ఓట్ల కోసం కాదన్నారు. 15 నెలల పాలనలో ఇచ్చిన మాట నిలబెట్టున్నామని చెప్పేందుకే ఈ సభను ఏర్పాటు చేసినట్లు సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని చెప్పేందు తాము అనంతపురానికి వచ్చామన్నారు. సూపర్ సిక్స్ పథకాల ను– సూపర్ హిట్ చేశారని చెప్పడానికే ఈ విజయోత్సవ సభను నిర్వహిస్తున్నామన్నారు. సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదని.. బాధ్యతగా ప్రజలకు ఇచ్చిన హామీల అమలు అని అభివర్ణించారు. 57 శాతం మంది ప్రజలు ఓట్లేశారని.. 94 శాతం స్ట్రైక్ రేట్ వచ్చిందని.. 164 సీట్లు కూటమికి ఇచ్చి ప్రతిపక్షానికి హోదా కూడా లేకుండా చేశారని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. గత పాలకులు ప్రజా వేదికను కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టి రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టిందన్నారు. అవినీతి అక్రమాలు, అప్పులు, తప్పుడు కేసులతో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన పెట్టుబడులను తరిమేసి.. రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వం దాదాపు 93 పథకాలను నిలిపి వేసిందని గుర్తు చేశారు. పేద, మధ్య తరగతి జీవితాలను మార్చేందుకు సూపర్ సిక్స్ గా హామీ ఇచ్చాం. అధికారంలోకి రాగానే ఈ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. సూపర్ సిక్స్ అంటే అవహేళన చేశారన్నారు. పెన్షన్ల, సూపర్ సిక్స్‌పై నాడు వాళ్లు ఏమన్నారో గుర్తుందా అంటూ ప్రజలను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. సూపర్ సిక్స్ అంటే హేళన చేశారన్నారు. పింఛన్ల పెంపు అంటే అసాధ్యమని పేర్కొన్నా రన్నారు. పిల్లలందరికీ తల్లికి వందనం అంటే ట్రోల్ చేశారని చెప్పారు. ఇంకా చెప్పాలంటే.. మెగా డీఎస్సీ అవ్వదన్నారు... దీపం వెలగదన్నారు... ఫ్రీ బస్సు కదలదన్నారంటూ గత వైసీపీలోని పెద్దలు చేసిన ప్రకటనలను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అసాధ్యాన్ని సుసాధ్యం చేసిందని తెలిపారు. సూపర్ సిక్స్– సూపర్ హిట్ విజయోవత్సవ సభకు అశేషంగా వచ్చిన తరలి వచ్చిన మూడు పార్టీల శ్రేణులకు, ప్రజలకు, మహిళలకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. నేపాల్ దేశంలో ఆందోళనలు జరుగుతున్నాయని.. అక్కడ మన తెలుగువాళ్లు 200 మంది చిక్కుకు పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని స్వస్థలాలకు తిరిగి తీసుకురావడానికి మంత్రి లోకేశ్‌కు బాధ్యతలు అప్పగించామని చెప్పారు. ఆయన రియల్ టైమ్ గవర్నెన్సులో ప్రతీ క్షణం సమీక్షిస్తూ చిక్కుకు పోయిన వారిని వెనక్కు రప్పించే ప్రయత్నంలో ఉన్నారని సీఎం చంద్రబాబు వివరించారు.

## డిప్యూటీ సీఎం ఫొటోపై పిటిషన్ కొట్టివేసిన హైకోర్ట్



**అమరావతి:** ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫొటోను ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టివేసింది. పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం.. డిప్యూటీ సీఎం ఫొటో ఏర్పాటు చేయకూడదని నిషేధం ఎక్కడ ఉంది? అని ప్రశ్నించింది. రాజకీయ దృష్టితో, ఉద్దేశపూర్వకంగా పిటిషన్ దాఖలైందని అభిప్రాయపడింది. అయితే, ప్రజాహిత ప్రయోజనాల కోసం చట్టబద్ధంగా కోర్టును ఆశ్రయించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోర్టు స్పష్టం చేసింది. సమాజానికి మేలు చేసే విధంగా, నిజమైన ప్రజా ప్రయోజనాలపై దృష్టి సారించిన పిటిషన్లను మాత్రమే కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈ తీర్పుతో పాటు, రాజకీయ లక్ష్యాలతో కోర్టులను వేదికగా మార్చే ప్రయత్నాలు మంచిదికాదని ధర్మాసనం హెచ్చరించింది. కాగా, డిప్యూటీ సీఎం ఫొటోను ప్రభుత్వ కార్యాలయాల్లో చట్టబద్ధమైన అనుమతులు లేకుండా ప్రదర్శిస్తున్నారంటూ రైల్వే విశ్రాంత ఉద్యోగి వై.కొండలరావు ఈ పిల్ దాఖలు చేశారు. చిత్రపటాల ప్రదర్శన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట విధానం తీసుకొచ్చేవరకు కార్యాలయాల్లో డిప్యూటీ సీఎం ఫొటో తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అయితే, ఈ వ్యాజ్యంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం విచారణ జరిపి పిటిషన్‌ను కొట్టివేసింది.

# రెడ్‌బుక్‌లో చాలా ఉన్నాయ్



**అమరావతి:** విద్యాశాఖ, ఐటీ మంత్రి నారా లోకేష్ సంచలన వాఖ్యలు చేశారు. టీడీపీ పార్టీ ఆఫీసంటే అది కార్యకర్తల కార్యాలయమే అన్నారు. సీఎం చంద్రబాబుని కలవాలంటే అప్పాయింట్‌మెంట్ అవసరంకానీ.. పార్టీ ఆఫీసుకు ఎవరు ఎప్పుడొచ్చినా అందుబాటులో ఉండి ఫిర్యాదులు తీసుకుంటామని వెల్లడించారు. ఢిల్లీ బీజేపీ ఆఫీసు కన్నా టీడీపీ ఆఫీస్ పెద్దగా ఉందన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థికి ఎందుకు ఓటేసిందో వైఎస్ జగన్‌నే అడగాలన్నారు. 2029 ఎన్నికల్లో కూడా మోదీకే తమ పూర్తి మద్దతు ఉంటుందని చెప్పారు. అలాగే తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్‌ని కూడా కలుస్తానంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ అక్కను కవితను టీడీపీలో తీసుకోవడమంటే.. జగన్‌ని పార్టీలో చేర్చుకోవడమేనని పేర్కొన్నారు. తాను 2024 ఎన్నికలకు ముందు అక్రమార్కులకు 'రెడ్ బుక్'తో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రెడ్‌బుక్‌లో చాలా ఉన్నాయని, వాటిని ఒక్కొక్కటిగా బయటికి తీసుకొస్తానన్నారు. వైసీపీ నేతలెవరూ అవినీతి జరగలేదని చెప్పడం లేదు. దొరికిపోతానన్న భయంతోనే మాజీ సీఎం, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్. జగన్ బెంగుళూరులో ఉన్నారన్నారు. తెలంగాణపై టీడీపీ ఫోకస్ చేస్తోందని.. త్వరలో పార్టీని బలోపేతం చేయడానికి నిర్ణయం తీసుకుంటామన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీపై పార్టీ అధినేత నిర్ణయం తీసుకుంటారన్నారని చెప్పారు. సంక్షేమ పథకాలను బూత్ స్థాయికి తీసుకెళ్లాలని ప్రధాని సూచించారన్నారు. స్వదేశీ వస్తువులను ప్రమోట్ చేయాలని ప్రధాని చెప్పినట్లు లోకేష్ తెలిపారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారి వివరాలు తెలుసుకు న్నారు. అక్కడి అధికారులు లోకేష్‌కు వివరాలు తెలియజేశారు. ఇప్పటివరకు 215 మంది తెలుగువారు నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో చిక్కుకున్నట్లు సమాచారం. ఈ సమస్యపై నారా లోకేష్ సత్వరమే స్పందించి పరిష్కారం దిశగా కృషి చేస్తున్నారు .కేంద్రంతో సంప్రదించి బాధితులను స్వస్థలాలకు చేరుస్తామని హామీ ఇచ్చారు. నేపాల్‌లో చిక్కుకున్న బాధితులతో మంత్రి లోకేష్ వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. నేపాల్ చిక్కుకున్న సూర్యప్రభతో మాట్లాడారు. అక్కడి పరిస్థితిని లోకేష్‌కు సూర్య ప్రభ వివరించారు. ముక్తినాథ్ దర్శనానికి నేపాల్ వెళ్లి చిక్కుకున్నామని సూర్యప్రభ తెలిపారు. హోటల్ గది నుంచి బయటకు రావొద్దని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొ స్తామని తెలిపారు కాఠ్మాండూ నుంచి విశాఖపట్నంకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి నేపాల్‌లో చిక్కుకున్న వారిని రాష్ట్రానికి రప్పించాలని అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు . బాధితులకు తక్షణ సహాయం అందించాలని, ప్రతి రెండు గంటలకు ఒకసారి వారి క్షేమ సమాచారం తెలుసుకోవాలని సూచించారు.

## అనకాపల్లి జిల్లాలో గిరిజనులు వినూత్న నిరసన



**అనకాపల్లి, సెప్టెంబర్ 10:** బిల్లులు చెల్లించడం లేదుంటూ రహదారి పనులను కాంట్రాక్టర్ అర్ధాంతరంగా నిలిపి వేశారు. దీంతో రహదారి మార్గం లేక.. గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులు పూర్తిగా బురదమయం కావడంతో.. గిరిజనులు వినూత్న నిరసనకు దిగారు. ఆయా గ్రామస్తులంతా రహదారి మార్గంలో అర్థనగ్నంగా కూర్చోని నిరసన చేపట్టారు. ఈ ఘటన అనకాపల్లి జిల్లాలోని రావికమతం మండలం చినపాచిల, ఆర్జాపురం గ్రామాల్లో చోటు చేసుకుంది. ప్రభుత్వం చొరవ తీసుని.. 8 వేల మంది కష్టాలను తీర్చాంటూ వారంతా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో రహదారులను పట్టించుకోలేదన్న సంగతి అందరికి తెలిసిందే. కూటమి ప్రభుత్వం కొలువు తీరన తర్వాత.. రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇచ్చింది. అందులో భాగంగా ఏజెన్సీ ప్రాంతాల్లో సైతం రహదారుల నిర్మాణం చేపట్టింది. రహదారుల నిర్మాణం చేపట్టిన కాంట్రాక్ట ర్లకు చెల్లింపులు చేసుకొంటూ వస్తుంది. అందులోభాగంగా కొంత ఆలస్యమైంది. ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్.. రహదారి పనులను మధ్యంలోనే వదిలేసి వెళ్లిపోయాడు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరి ముఖ్యంగా అనారోగ్యం బారిన పడిన గిరిజనులను ఆసుపత్రికి తీసుకు వెళ్లేందుకు సరైన రహదారి సైతం లేక పోవడంతో.. గిరిజనులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చొరవ తీసుకుని..తమ కష్టాలను తీర్చాలంటూ ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు.

# సుప్రీం కోర్టులో నేపాల్ ప్రస్తావన
# భారత రాజ్యాంగంపై సీజేఐ జస్టిస్ గవాయ్ ప్రశంసలు

: రాష్ట్ర శాసనసభల బిల్లులకు గవర్నర్ల ఆమోదం అంశంపై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ తాజాగా నేపాల్ ప్రస్తావన తెచ్చారు. తనకు భారత రాజ్యాంగం గర్వకారణమని వ్యాఖ్యానించారు. 'ఒక్కసారి మన చుట్టూ ఉన్న దేశాల్లో ఏం జరుగుతోందో చూడండి.. మన రాజ్యాంగాన్ని చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది' అని వ్యాఖ్యానించారు. చీఫ్ జస్టిస్ అభిప్రాయంతో మరో న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్ సేథ్ కూడా ఏకీభవించారు. బంగ్లాదేశ్‌లో నిరుడు జరిగిన ఘటనలను గుర్తు చేశారుఇక విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. బిల్లులకు సంబంధించి గవర్నర్లకు ఉన్న అధికారాలను సమర్థించే ప్రయత్నం చేశారు. చాలా అరుదుగా మాత్రమే గవర్నర్లు బిల్లుల పరిశీలనకు నెల రోజులకు మించి సమయాన్ని తీసుకుంటారని అన్నారు. ఇందుకు సంబంధించిన గణాంకాలను సుప్రీం ముందుంచే ప్రయత్నం చేశారు. 90



శాతం బిల్లులను నెలలోపే గవర్నర్‌లు క్లియర్ చేస్తారని చెప్పారు. సొలిసిటర్ జనరల్ తెలిపిన వివరాల ప్రకారం, 1970–2025 మధ్య కేవలం 20 బిల్లులనే గవర్నర్లు రిజర్వ్‌లో పెట్టారు. అయితే, చీఫ్ జస్టిస్ మాత్రం ఈ వాదనలతో పూర్తిగా ఏకీభవించ లేదు. 'ఈ గణాంకాలను పరిగణనలోకి తీసుకోలేము. రాష్ట్రాల కోణంలో ఇది సబబు కాదు. వాళ్ల గణాంకాలను కూడా మేము పరిగణనలోకి తీసుకోలేదు. మీరు కూడా గతంలో వారి గణాం కాలపై అభ్యంతరం చెప్పారు. కాబట్టి, ఇప్పుడు ఈ విషయాల్లోకి వెళ్లదలుచుకోలేదు' అని అన్నారు.బంగ్లాదేశ్‌లో గత ఏడాది విద్యా ర్థుల ఆధ్వర్యంలో జరిగిన నిరసనల్లో పలు హింసా త్మక ఘట నలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా నేపాల్‌లో కూడా అక్కడి యువత పాలకవర్గంపై కదం తొక్కుతోంది. ఈ పరిణామాలను భారత ప్రభుత్వం నిశితంగా గమనిస్తోంది.

## తేల్చేశారు టీవీకేతో బీజేపీ పొత్తుకు నో ఛాన్స్



**చెన్నై:** సినీ నటుడు విజయ్ నాయకత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే)తో తమ పార్టీ పొత్తు పెట్టుకునే అవకాశాలే లేవని బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై స్పష్టం చేశారు. పార్టీపరంగా రెండు మహానాడులు నిర్వహించి జనసమీకరణ చేసినంత మాత్రాన ఆ జనం టీవీకేకు ఓట్లు వేస్తారనే గ్యారెంటీ లేదని, జనాన్ని చూసి విజయ్ మోసపోకూడదన్నారు. ఓ ఆంగ్ల టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సిద్ధాంతపరంగా బీజేపీ తమ పార్టీకి బద్ధ శత్రువు అని స్పష్టంగా విజయ్ ప్రకటించిన తర్వాత తామెలా ఆ పార్టీతో పొత్తుపెట్టుకోగలమని ఆయన ప్రశ్నించారు.ప్రస్తుతం డీఎంకే ప్రభుత్వానికి చరమగీతం పాడటమే ఎన్డీయే ప్రధాన లక్ష్యమని, ఆ దిశగానే అసెంబ్లీ ఎన్నికల్లోగా బలమైన కూటమిని ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఏది ఏమైనప్పటికీ టీవీకేతో బీజేపీ పొత్తుపెట్టుకునే అవకాశాలు లేనేలేవని అన్నామలై స్పష్టం చేశారు.అన్నాడీఎంకేలో సమస్యలకు డీఎంకే కారణం..రాష్ట్రంలో అన్నాడీఎంకేలో జరుగుతున్న అన్ని సంఘటనలకు డీఎంకే కారణమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ అన్నారు. అన్నాడీఎంకే సీనియర్ నేత సెంగోటయ్యన్ ఆ పార్టీ అధిష్టానంపై ఆగ్రహం వ్యక్తం చేయడం వెనుక డీఎంకే ప్రమేయం ఉందన్నారు. ఈ నెల 11న ఢిల్లీ వెళ్లి పార్టీ జాతీయ నాయకులను కలుసుకుని అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరుపుతాననని చెప్పారు.

## తాత్కాలిక ప్రభుత్వ చీఫ్‌గా సుశీలా కర్కి పేరును ప్రతిపాదించిన జెన్-జెడ్

**కాఠ్మాండు :** నేపాల్‌లో జనరేషన్ జెడ్ విధ్వంసం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. దేశంలో సోషల్ మీడియా ద్వారా ఉద్యమ్యాన్ని ఉసిగొల్పుతున్న ఆ జెన్ జెడ్ గ్రూపుకు చెందిన నేతలు తాత్కాలిక ప్రభుత్వ చీఫ్‌ను ప్రకటించారు. తాత్కాలిక ప్రభుత్వ చీఫ్‌గా మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కి(%ూబంప్తఱశ్రీఖ ఖుతీ¤ఱ%) పేరును ప్రకటించారు. ప్రభుత్వాన్ని నడిపేందుకు ఆమెకు పగ్గాలు ఇవ్వాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా ఉద్యమాన్ని నిర్వహిస్తున్న జనరేషన్ జెడ్ తాజాగా ఈ ప్రతిపాదన చేసింది. ప్రస్తుతం నేపాల్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే.సోషల్ మీడియా బ్యాన్‌ను వ్యతిరేకిస్తూ జెన్ జెడ్ భారీ ఉద్యమాన్ని చేపట్టింది. జెన్ జెడ్‌లో 13 ఏళ్ల నుంచి 28 ఏళ్ల మధ్య ఉన్న యువత పాల్గొన్నది. అయితే తాము చేపట్టిన ఉద్యమాన్ని కొందరు అవకాశవాదులు తప్పుదారి



పట్టించినట్లు జెన్ జెడ్ ఆరోపిస్తున్నది. ప్రధాని కేపీ శర్మ ఓలీ రాజీనామా చేసిన తర్వాత పరిస్థితులు మరీ అదుపు తప్పాయి. రాష్ట్రపతి కార్యాలయాన్ని, పార్లమెంట్ బిల్డింగ్‌ను, సుప్రీంకోర్టు బిల్డింగ్‌ను నిరసనకారులు దగ్ధం చేసిన విషయం తెలిసిందే.ప్రస్తుతం నేపాల్ ఆర్మీ దేశాన్ని ఆధీనంలోకి తీసుకున్నది. బుధవారం రోజున నిరసనకారులతో చర్చలు నిర్వహించారు. తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరిగాయి. ఆన్‌లైన్ వర్చువల్ మీటింగ్‌లో సుమారు నాలుగువేల మంది పాల్గొన్నారు. ఆ సమయంలో కర్కి పేరు ప్రస్తావనకు వచ్చింది. ఆర్మీతో పాటు తాత్కాలిక ప్రభుత్వాధికా సుశీలా చర్చల్లో పాల్గొనాలని జెన్ జెడ్ అభిప్రాయపడింది.

## ఆజమ్‌ఖాన్‌కు బెయిల్ ఇచ్చిన హైకోర్టు కానీ, జైలులోనే ఎస్పీ నేత



**రాంపూర్:** సమాజ్‌వాదీ పార్టీ నేత ఆజమ్ ఖాన్‌కు బెయిల్ మంజూరీ చేసింది అలహాబాద్ హైకోర్టు. రాంపూర్‌లోని దుంగార్పూర్ కాలనీవాసులను బలవం తంగా తరలించిన కేసులో ఆయన జైలు శిక్ష అనుభవిస్తున్నారు. జస్టిస్ సమీర్ జైన్ ఆయనకు బెయిల్ అప్రూవ్ చేశారు. రాంపూర్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు.. ఆ కేసులో ఆజమ్‌ఖాన్‌కు పదేళ్ల జైలుశిక్ష విధించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఆజమ్‌ఖాన్‌తో పాటు కాంట్రాక్టర్ బర్కత్ అలీ దాఖలు చేసిన పిటీషన్లపై హైకోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. ఈ కేసులో కాంట్రాక్టర్ బర్కత్ అలీ ఏడేళ్ల జైలుశిక్ష అనుభవిస్తున్నాడు. గత ఏడాది మే 30వ తేదీన ఆజమ్‌ఖాన్‌కు శిక్ష ఖరారైంది. ఎంపీ,ఎమ్మెల్యే కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆయన హైకోర్టుకు వెళ్లారు. 2019 ఆగస్టులో అబ్రార్ అనే వ్యక్తి ఆజమ్‌ఖాన్‌పై కేసు పెట్టారు. రాంపూర్‌లోని గంజ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. 2016 డిసెంబర్‌లో జరిగిన ఇండ్ల కూల్చివేత ఘటన సమయంలో తనపై ఆజమ్‌తో పాటు పోలీసు ఆఫీసర్ అలీ హసన్ ఖాన్, బర్కత్ అలీ దాడికి పాల్పడినట్లు అబ్రార్ ఆరోపించారు. దీంతో పాటు దుంగార్పూర్ కాలనీ వాసులు ఆజమ్‌ఖాన్‌పై 12 వేర్వేరు కేసుల్ని నమోదు చేశారు. ఆజమ్‌ఖాన్‌కు బెయిల్ మంజూరీ చేసినా.. ఆయన ఇప్పట్లో జైలు నుంచి బయటకు రావడం కష్టమే. ఎందుకంటే ఇదే ఘటనకు చెందిన మరికొన్ని కేసుల్లో ఆయన బెయిల్ పెండింగ్‌లో ఉన్నది.

## పొరుగు దేశాల్లో ఏం జరుగుతుందో గమనిస్తున్నారా?
## భారత రాజ్యాంగాన్ని కీర్తించిన సీజేఐ గవాయ్

**న్యూఢిల్లీ:** భారత రాజ్యాంగంపై ప్రశంసలు కురిపించారు సీజేఐ బీఆర్ గవాయ్. నేపాల్‌లో జరుగుతున్న విధ్వంసాన్ని ఆయన ఎత్తిచూపారు. రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లులకు గవర్నర్లు, రాష్ట్రపతి క్లియరెన్స్ ఇచ్చే అంశంలో దాఖలైన పిటీషన్లపై ఇవాళ సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు జరుగుతున్న సమయంలో సీజీ గవాయ్ కొన్ని వ్యాక్యలు చేశారు. మన దేశ రాజ్యాంగం పట్ల గర్వంగా ఉందన్నారు. పొరుగు దేశాల్లో ఏం జరుగుతుందో గమనిస్తున్నారా, నేపాల్‌లో ఏం జరిగిందో చూస్తున్నాము కదా అని ఆయన ఓ సందర్భంలో అన్నారు. సీజేఐ గవాయ్ చేసిన వ్యాఖ్యలను జస్టిస్ విక్రమ్ నాథ్ సమర్థించారు. బంగ్లాదేశ్‌లో కూడా ఉద్రిక్త పరిస్థితుల్ని చూసినట్లు చెప్పారు.ఈ కేసులో రేపు కూడా వాదనలు కొనసాగనున్నాయి. 1970 నుంచి ఇప్పటి వరకు కేవలం 20 బిల్లులు మాత్రమే గవర్నర్ల వద్ద పెండింగ్‌లో ఉన్నాయని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 17 వేల బిల్లులు పాసైనట్లు ఆయన చెప్పారు. ఆ



సమయంలో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాది సిబల్ మధ్య పరస్పర వాదనలు జరిగాయి. బిల్లులను గవర్నర్లు పెండింగ్‌లో పెడుతున్నారని చేసిన ఆరోపణలను మెహతా కొట్టిపారేశారు. అవన్నీ అబద్దాలు అని ఆయన అన్నారు.గవర్నర్లు రాజ్యాంగ వ్యతిరేక సూచనలను ఫాలోకావడం సరికాదు అని తుషార్ అన్నారు. అయితే కొన్ని సందర్భాల్లో రాజ్యాంగాన్ని రక్షించేందుకు బిల్లులను అడ్డుకునే శక్తి గవర్నర్లకు ఉన్నట్లు మెహతా తెలిపారు. గవర్నర్లు ప్రభుత్వానికి సేవకులు కాదు అని, కానీ వ్యక్తిగతంగా రాజ్యాంగ ఆఫీసును నడిపిస్తారని మెహతా అన్నారు.ఎన్ని బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నది విషయం కాదు అని, నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచారా లేదా అన్నది కీలక అంశం అవుతుందని వాదనల సమయంలో జస్టిస్ జే సూర్యకాంత్ అన్నారు. ఉభయ సభలు పాస్ చేసిన బిల్లులను ఎలా గవర్నర్లు నొక్కిపెడుతారని జస్టిస్ నర్సింహా ప్రశ్నించారు.

## ఇద్దరు మహిళలను హత్య చేసిన వ్యక్తి




**రాంచీ:** ఒక వ్యక్తి ఇద్దరు మహిళలను హత్య చేశాడు. వారి మృతదేహాలను ఒక చోట పాతిపెట్టాడు. మహిళల మిస్సింగ్ పై దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడ్ని అరెస్ట్ చేశారు. అయితే పోలీస్ కస్టడీలో అతడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జారండ్‌లోని గిర్డిహ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శ్రీకాంత్ చౌదరి అనే వ్యక్తికి 25 ఏళ్ల సోని దేవితో చాలా కాలంగా సంబంధం ఉన్నది. అటవీ ప్రాంతంలో ఆమెను రహస్యంగా కలిసేవాడు. అయితే ఆమెకు మరి కొందరితో సంబంధం ఉన్నట్లు అతడు అనుమానించాడు.కాగా, సెప్టెంబర్ 8న 32 ఏళ్ల రింకు దేవితో కలిసి సోని దేవి ఆకులు సేకరించేందుకు అటవీ ప్రాంతానికి వెళ్లింది. అక్కడ మాటువేసిన శ్రీకాంత్ గొంతునొక్కి సోని దేవిని హత్య చేశాడు. సాక్ష్యం లేకుండా చేసేందుకు ఆమె వెంట ఉన్న రింకు దేవిని కూడా చంపాడు. అటవీ ప్రాంతంలో గొయ్యి తవ్వి మృతదేహాలను పాతిపెట్టాడు.మరోవైపు ఇద్దరు మహిళల అదృశ్యంపై వారి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మొబైల్ ట్రాకింగ్ ఆధారంగా శ్రీకాంత్‌ను నిందితుడిగా గుర్తించారు. మంగళవారం అతడ్ని అరెస్ట్ చేసి ప్రశ్నించగా నిజాన్ని ఒప్పుకున్నాడు. అలాగే మహిళల మృతదే హాలను పాతిపెట్టిన ప్రదేశాన్ని పోలీసులకు చూపించాడు. దీంతో మృతదేహాలను వెలికి తీసి పోస్ట్‌మా ర్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాగా, ఇద్దరు మహిళల హత్యలపై గ్రామస్తులు ఆగ్రహంతో రగిలిపోయారు. గవాన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. నిందితుడైన శ్రీకాంత్‌ను తమకు అప్పగించాలని, అతడ్ని చంపి న్యాయం చేస్తామని డిమాండ్ చేశారు. అయితే గవాన్ పోలీస్ స్టేషన్‌లోని కాన్ఫరెన్స్ రూమ్‌లో ఉన్న శ్రీకాంత్ ఉరివేసుకుని కనిపించాడు. పోలీసులు అతడ్ని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు.


## రాజ్ థాకరేని కలిసిన ఉద్ధవ్ థాకరే పొత్తులపై అన్నదమ్ముల చర్చలు.

**మహారాష్ట్ర :** శివసేన ఉద్ధవ్ పార్టీ చీఫ్ ఉద్ధవ్ థాకరే బుధవారం తన సోదరుడు, మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్ థాకరేను కలిశారు. రెండు పార్టీల మధ్య పొత్తులపై చర్చల మధ్య దాదర్ ప్రాంతంలోని రాజ్ థాకరే నివాసం 'శివ్‌తీర్థ్'లో సమావేశమయ్యారు. గత పక్షం రోజుల్లో థాకరే బ్రదర్స్ భేటీ కావడం ఇది రెండోసారి. ఇటీవల మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన త్రిభాషా విధానానికి వ్యతిరేకంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇద్దరు ఒకే వేదికపై కనిపించారు. మరాఠీ మెజారిటీగా ఉన్న మహారాష్ట్రలో పాఠశాలల్లో పిల్లలందరికీ హిందీని విధిగా బోధించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.ప్రభుత్వం ఆదేశాలు వివాదాస్పదం కావడంతో ఆ తర్వాత.. ఫడ్నవీస్ సర్కారు ఆ దేశాలను వెనక్కి తీసుకుంది. ఇదిలా ఉండగా.. 2005లో రాజ్ థాకరే శివసేన పార్టీని వీడారు. పార్టీ వీడడానికి ఉద్ధవ్ కారణమని విమర్శించారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయా పార్టీలు ఘోర పరాజయం పాలయ్యాయి. దాంతో ఇద్దరు సోదరులు మళ్లీ కలిసిపోయారు. త్వరలో బృహన్ ముంబయి మున్సిపల్



కార్పొరేషన్‌తో సహా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం కూటమిగా పోటీ చేయాలని రెండు పార్టీలు భావిస్తున్నాయి. అయితే, ఇప్పటివరకు ప్రకటన చేయలేదు. అదే జరిగితే రెండు పార్టీలకు బీజేపీ ప్రధాన ప్రత్యర్థిగా మారనున్నది. కూటమి చర్చల మధ్య గత నెలలో జరిగిన బెస్ట్ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికల్లో శివసేన , ఎంఎన్ఎస్ ఎదురుదెబ్బ తగిలింది. ఇక్కడ రెండు పార్టీల మద్దతు ఉన్న ప్యానెల్ మొత్తం 21 స్థానాలను కోల్పోయింది.శివసేన ) చీఫ్, ఎంఎన్ఎస్ చీఫ్ మధ్య ఇటీవల జరిగిన సమావేశంపై.. బీజేపీ ముంబయి యూనిట్ చీఫ్, ఎంఎల్ఏ అమీత్ సతం మాట్లాడుతూ.. రాజకీయ నాయకుల మధ్య కుటుంబ సమావేశాల కంటే ప్రజల దృష్టి అభివృద్ధి సమస్యలపైనే ఉందని ఉన్నారు. ఎవరు ఎవరిని కలుస్తున్నారు.. వారి కుటుంబ సంబంధాలు ఏంటనేది ముఖ్యం కాదన్నారు. కానీ, వర్లి, పరిసర ప్రాంతాల్లో అటల్ సేతు, కోస్టల్ రోడ్, బీడీడీ చావల్స్‌ను ఎవరు అభివృద్ధి చేశారు.. ముంబయి అంతటా భారీ సీసీటీవీ కెమెరాల నెట్‌వర్క్‌ను ఎవరు ఏర్పాటు చేశారు అనేదే ముఖ్యమన్నారు. ఇవే ప్రధాన సమస్యలని.. ముంబైకర్లు దీని ఆధారంగా ఓటు వేస్తారని అమీత్ పేర్కొన్నారు.


## అనుమానిత ఐసిస్ ఉగ్రవాది అరెస్ట్



**ఢిల్లీ:** దేశవ్యాప్తంగా ఉగ్రవాద కార్యకలాపాలపై కేంద్ర ప్రభుత్వం హై అలర్ట్‌లో ఉంది. ఈ నేపథ్యంలో జార?ండ్ రాంచీ నగరంలోని ఇస్లాంనగర్ ప్రాంతంలో అనుమానిత ఐసిస్ ఉగ్రవాది అజార్ డానిష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్, జార?ండ్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) రాంచీ పోలీస్ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగా అజార్ డానిష్‌ను అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి కొన్ని డిజిటల్ పరికరాలు, పాస్‌పోర్టులు, ఐడియాలజీకి సంబంధించిన డేటా వంటి ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.అజార్ డానిష్‌పై ఢిల్లీలో గతంలో ఒక కేసు నమోదు కావడంతో, అతడిని అరెస్టు చేయడానికి ఢిల్లీ స్పెషల్ సెల్ ప్రత్యేకంగా ఈ ఆపరేషన్‌ను చేపట్టింది. అజార్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ఐసిస్ నెట్‌వర్క్ దేశంలో ఇంకా ఏ స్థాయిలో విస్తరించిందన్న దానిపై అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# రగులుతున్న హిమాలయ దేశం
# నేపాల్ సరిహద్దుల్లో భారత్ హై అలర్ట్

**నేపాల్ :** జన్ జడ్ నిరసనలతో హిమాలయ దేశం నేపాల్ రగిలిపోతోంది. ప్రభుత్వ అవినీతి, అడ్డగోలు నిర్ణయాలపై ప్రజాగ్రహం కట్టలుతెంచుకుంది. సామాజిక మాధ్యమాలపై నిషేధం, అవినీతికి వ్యతిరేకంగా జన్-జడ్ నిరసనకారులు రెండు రోజులుగా దేశ వ్యాప్తంగా విధ్వంసం సృష్టిస్తున్నారు. ప్రజాగ్రహానికి జడిసి నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో రంగంలోకి దిగిన సైన్యం.. దేశ వ్యాప్తంగా కర్ఫ్యూ విధించింది. ఈ నేపథ్యంలో నేపాల్‌లో చెలరేగుతున్న జన్-జడ్ నిరసనలను నిశితంగా పరిశీలిస్తున్న భారత్ అప్రమత్తమైంది.నేపాల్‌లోని అశాంతిని ఆసరాగా చేసుకుని సంఘ విద్రోహ శక్తులు భారత భూభాగంలోకి ప్రవేశించి, సరిహద్దు రాష్ట్రాల్లో హింసను ప్రేరేపించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. నేపాల్ సరిహద్దు రాష్ట్రాల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. ఉత్తరాఖండ్,



ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల పోలీసులతో పాటు సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ) బలగాలను అప్రమత్తం చేశారు. ప్రస్తుత పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరి జిల్లాలోని గౌరిఫంటా సరిహద్దు వద్ద భద్రతా దళాలు పోలీసు పోర్టును ఏర్పాటు చేశారు. నేపాలీ పౌరులను భారత భూభాగంలోకి అనుమతించడం లేదు. అయితే, పొరుగు దేశంలోని భారతీయుల్ని మాత్రం స్వదేశంలోకి అనుమతిస్తున్నారు. అదేవిధంగా నేపాల్ కూడా భారతీయుల్ని తమ భూభాగంలోకి అనుమతించడం లేదు. సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు మూగబోయాయి. పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలోని పానిటాంకి సరిహద్దు పట్టణంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం నిలిచిపోయింది. దీంతో వస్తువులు సరఫరా చేసే ట్రక్కులు బార్డర్ వద్ద చిక్కుకుపోయాయి.

# అతని దూకుడే కొంపముంచిందా

ఆసియా కప్‌కు టీమిండియాను సెలక్ట్ చేసిన తర్వాత దాంట్లో శ్రేయస్ అయ్యర్ లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. చివరిసారిగా 2023 నవంబర్‌లో టీ20 ఫార్మాట్‌లో ఆడిన అయ్యర్, ఆ తర్వాత తన అద్భుతమైన నాయకత్వ లక్షణాలతో, బ్యాటింగ్‌లో నిలకడైన ప్రదర్శనతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. 30 ఏళ్ల శ్రేయాస్ అయ్యర్ 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు మూడవ ఐపీఎల్ ట్రోఫీని అందించాడు. అంతేకాకుండా, 2024–25 దేశీయ సీజన్‌లో ముంబైని సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ విజేతగా నిలిపాడు. 2025లో జరిగిన ఐపీఎల్‌లో అయ్యర్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. 17 మ్యాచ్‌లలో 175 స్ట్రైక్ రేట్‌తో 604 పరుగులు చేశాడు. అతని అద్భుతమైన బ్యాటింగ్, వ్యూహాత్మక నాయకత్వం పంజాబ్ కింగ్స్‌ను 2014 తర్వాత రెండవసారి ఐపీఎల్ ఫైనల్‌కు చేర్చాయి. అయినా, ఆసియా కప్ జట్టులో అయ్యర్‌కు స్థానం దక్కలేదు. కనీసం రిజర్వ్ ఆటగాళ్ల జాబితాలో కూడా లేకపోవడం చాలామందిని ఆశ్చర్యపరిచింది.అయ్యర్ గురించి మణిందర్ సింగ్ వ్యాఖ్యలు“ఒక ఆటగాడు మైదానంలో దూకుడుగా ఉంటే అది చెడు ప్రవర్తనగా మారనంత వరకు సమస్య కాదు. అతను మిమ్మల్ని చూసిన ప్రతిసారీ పలకరించకపోవచ్చు, కానీ బహుశా అతను ఆటపై దృష్టి పెట్టడం, వివిధ పరిస్థితుల్లో ఎలా ఆడాలని ఆలోచించడంలో నిమగ్నమై ఉండవచ్చు. అది ఒక గొప్ప అథ్లెట్ లక్షణం” అని మణిందర్ అన్నారు. అయ్యర్ నాయకత్వంపై ప్రశంసలు కురిపించిన మణిందర్, 6–7 సంవత్సరాల క్రితమే తానూ అతడు భారత జట్టుకు తర్వాతి కెప్టెన్ కావాలని చెప్పానని గుర్తు చేసుకున్నారు. “ఇప్పుడు వారు అతన్ని సెలక్ట్ చేస్తారని నాకు నమ్మకం లేదు. భారత టీ20ఐ జట్టులో చోటు సంపాదించడానికి అతను ఇంకా ఏమి చేయాలి?.. నేను నమ్మకం కోల్పోయాను. కానీ అతను ఒక అద్భుతమైన ఆటగాడు, మంచి



క్రికెటింగ్ మైండ్ ఉంది. అతను మన వైట్‌బాల్ క్రికెట్‌కు కెప్టెన్‌గా ఉండాలి” అని అన్నారు. యశస్వి జైస్వాల్ ఎంపిక లేకపోవడంపై ఆశ్చర్యంభారత ఆసియా కప్ జట్టులో మరో ముఖ్యమైన లోపం యశస్వి జైస్వాల్ లేకపోవడం. టెస్టులు, టీ20ఐలలో ఓపెనర్‌గా అతను ఇప్పటికే తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. జైస్వాల్ ఇప్పటివరకు 22 టీ20ఐ ఇన్నింగ్స్‌లలో 36.15 సగటుతో 723 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2024 టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టులో కూడా జైస్వాల్ సభ్యుడే.జైస్వాల్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నారు“జైస్వాల్ జట్టులో లేకపోవడం నాకు ఆశ్చర్యం కలిగించింది. అతను ఒక గొప్ప ఆటగాడు. అతను ఆటలో ఎంత పరిణతి సాధించాడో, ఎంత కష్టపడ్డాడో నేను చూశాను. అతను టీ20, వన్డే, టెస్టు ఫార్మాట్‌లకు అద్భుతంగా అడ్జస్ట్ చేసుకుంటాడు. అలాంటి ఆటగాడి నుంచి ఆత్మవిశ్వాసాన్ని మనం ఎందుకు తీసేస్తున్నాం? ఇలా చేయడం ద్వారా ఒకరి కెరీర్‌ను నాశనం చేయవచ్చు. ఈ ఆటగాళ్లు మానసికంగా దృఢంగా ఉంటారు, కానీ ఇదే పరిస్థితిలో మరొకరు ఉంటే ఆత్మవిశ్వాసం కోల్పోవచ్చు” అని మణిందర్ అన్నారు.శుభ్‌మన్ గిల్ టెస్టు కెప్టెన్సీపై అభిప్రాయాలురోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత టెస్టు ఫార్మాట్‌లో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన శుభ్‌మన్ గిల్ గురించి కూడా మణిందర్ సింగ్ మాట్లాడారు. గిల్ తన తొలి టెస్టు సిరీస్‌లో కెప్టెన్‌గా పది ఇన్నింగ్స్‌లలో 75.4 సగటుతో 754 పరుగులు చేసి, నాలుగు సెంచరీలు సాధించాడుఅయితే, ఐదు టెస్టుల సిరీస్‌లో రెండు జట్ల మధ్య తీవ్ర పోటీ జరగడంతో గిల్ నాయకత్వం పలుసార్లు పరీక్షకు గురైంది. “నిజాయితీగా చెప్పాలంటే, నేను కొద్దిగా నిరాశ చెందాను. అతని నుంచి నేను మరింత దూకుడు ఆశించాను. మొదటి టెస్టులో ఇంగ్లాండ్ 371 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేటప్పుడు, అతను అంత యాక్టివ్ గా లేడు. అతను పరిస్థితులను కంట్రోల్ చేయడానికి ప్రయత్నించడం లేదు. ఐదవ టెస్టులో అతను కొంచెం స్థిరపడినట్లు కనిపించాడు. అతనికి మంచి క్రికెటింగ్ మైండ్ ఉంది. భవిష్యత్తులో కెప్టెన్‌గా రాణించే కెపాసిటీ ఉంది. కానీ, అతను ఇతరుల చేత కంట్రోల్ కాకుండా, తనను తాను కంట్రోల్ లో ఉంచుకోవాలి” అని చెప్పుకొచ్చారు.

# పృథ్వీ షాకు కోర్టు షాక్

క్రికెటర్ పృథ్వీ షా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ సప్నా గిల్ మధ్య వివాదం ఇంకా కొనసాగుతోంది. తాజాగా, ఈ కేసులో పృథ్వీ షాకు ముంబై సెషన్స్ కోర్టు రూ.100 జరిమానా విధించింది. సప్నా గిల్ దాఖలు చేసిన పిటిషన్‌పై పృథ్వీ షా తన సమాధానం సమర్పించడంలో విఫలం కావడమే దీనికి కారణం. పోలీసుల నివేదిక ప్రకారం.. ముంబైలోని అంధేరి పబ్‌లో 2023 ఫిబ్రవరి 15న జరిగిన గొడవకు సంబంధించిన కేసు ఇది. ఈ కేసులో పృథ్వీ షాపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ సప్నా గిల్ దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించాలని కోర్టు గతంలో అనేక సార్లు పృథ్వీ షాకు సూచించింది. చివరి విచారణలో కూడా కోర్టు హెచ్చరించినప్పటికీ, పృథ్వీ షా మంగళవారం నాటి విచారణకు తన సమాధానాన్ని సమర్పించలేదు. దీంతో మరోసారి రూ.100 జరిమానాతో అవకాశం ఇస్తున్నాము అని న్యాయమూర్తి తెలిపారు. ఈ కేసు తదుపరి విచారణను డిసెంబర్ 16కు వాయిదా వేశారు.సప్నా గిల్ ఆరోపణలుపోలీసుల నివేదిక ప్రకారం.. 2023 ఫిబ్రవరి 15న రాత్రి 1 గంట సమయంలో అంధేరి పబ్‌లో సప్నా గిల్ స్నేహితుడు శోబిత్ ఠాకూర్ పృథ్వీ షాతో సెల్ఫీలు అడిగాడు. పృథ్వీ షా నిరాకరించడంతో గొడవ మొదలైంది. పృథ్వీ షా తన స్నేహితుడు ఆశిష్ సురేంద్ర యాదవ్‌తో కలిసి వెళ్తుండగా,



ఠాకూర్‌పై బేస్‌బాల్ బ్యాట్‌తో దాడి జరిగింది. పృథ్వీ షా మాత్రం తప్పించుకున్నాడు. ఆ తర్వాత శోబిత్ ఠాకూర్, సప్నా గిల్‌తో సహా ఆరుగురు వ్యక్తులు యాదవ్ వెంటపడి రూ. 50,000 డిమాండ్ చేశారని పోలీసులు తెలిపారు. ఈ ఘటన తర్వాత పోలీసులు సప్నా గిల్ తో పాటు ఆరుగురిపై కేసు నమోదు చేసి, ఫిబ్రవరి 17న ఆమెను అదుపులోకి తీసుకున్నారు. సప్నా గిల్ మూడు రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలయ్యారు.అయితే, ఈ సంఘటనపై సప్నా గిల్ వెర్షన్ మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంది. ఆమె ఆరోపణల ప్రకారం.. షా, యాదవ్ తమ వీఐపీ టేబుల్‌లో కూర్చోమని ఆమెను, ఠాకూర్‌ను ఆహ్వానించారు. ఠాకూర్ సెల్ఫీలు అడిగినప్పుడు, షా, యాదవ్ అతనిపై దాడి చేశారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు.పోలీసులు సప్నా ఈ గొడవలో తాను జోక్యం చేసుకునేందుకు ప్రయత్నించినప్పుడు, పృథ్వీ షా తనను వేధించాడని, లైంగికంగా దాడి చేశాడని సప్నా గిల్ ఆరోపించారు. ఈ ఆరోపణలపై సప్నా గిల్ పృథ్వీ షాపై కౌంటర్ ఫిర్యాదు కూడా దాఖలు చేశారు.

# ఆల్‌రౌండర్లే బలంగా


దుబాయ్: టీ20 వరల్డ్‌కప్ చాంపియన్ టీమిండియా.. ఇప్పుడు ఆసియా కప్‌పై కన్నేసింది. బుధవారం యూఏఈ జట్టుతో జరిగే తమ తొలి మ్యాచ్ ద్వారా టైటిల్ వేటను ఆరంభించబోతోంది. ఇప్పటికే 8సార్లు విజేతగా నిలిచిన భారత్ ఈసారి కూడా ఫేవరెట్‌గానే పోటీపడుతోంది. అలాగే ఆదివారం పాకిస్థాన్‌తో జరుగబోయే సమరానికి యూఏఈతో మ్యాచ్‌ను రిహార్సల్‌గా భావిస్తోంది. అయితే, భారత తుది జట్టు కూర్పు ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారింది. నుంచి జట్టులో ఆల్‌రౌండర్ల ప్రాధాన్యత ర్లను బరిలోకి దించేందుకు అతను ఇష్టపడుతున్నాడు. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీసలోనూ ఇదే సూత్రాన్ని అనుసరించి సుందర్‌కు గంభీర్ భావిస్తుంటాడు. ఇప్పుడు ఆల్‌రౌండర్ విభాగంలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌లకు జతగా శివమ్ దూబేను కూడా ఆడించే ఆలోచనలో ఉన్నాడు. దూబె స్పిన్నర్లను దీటుగా ఎదుర్కొని వేగంగా పరుగులు సాధించగలడు. అప్పుడు కుల్దీప్ యాదవ్ బెంచ్‌కే పరిమితం కాక తప్పదు. స్పిన్‌లో వరుణ్ చక్రవర్తి, అక్షర్‌కు తోడు అభిషేక్‌తో ఓవర్లు వేయించే అవకాశం ఉంది. ఇక కీపర్‌గా సంజూ శాంసన్‌ను




పక్కనబెట్టి జితేశ్ శర్మను ఆడించడం ఖాయమే. నెట్ సెషన్స్‌లోనూ జితేశ్ ఎక్కువగా ప్రాక్టీస్ చేరడంతో ఓపెనర్‌గా శాంసన్ స్థానం గల్లంతైంది. అతడిని మూడో నెంబర్‌లో ఆడించాలని అర్ష్‌దీప్ ప్రధాన పేసర్లుగా ఉంటారు.యూఏఈ పోటీ ఇచ్చేనా..? యూఏఈ జట్టుకిది భారీ మ్యాచ్‌గానే చెప్పవచ్చు. స్టార్ బౌలర్ బుమ్రాను ఎదుర్కోవడమే కాకుండా.. గిల్, సూర్యలాంటి బ్యాటర్లకు బౌలింగ్ చేయడం అసోసియేట్ సభ్యదేశానికి అరుదుగా లభించే అవకాశం. కెప్టెన్ మహ్మద్ వసీమ్, రాహుల్ చోప్రా, సిమ్రన్‌జీత్ సింగ్‌లపై జట్టు ఎక్కువగా ఆధారపడింది. ఏదేమైనా భారత్‌కు గట్టి పోటీనిచ్చేందుకు ప్రయత్నిస్తామని కోచ్ లాల్‌చంద్ రాజ్‌పుత్ అన్నాడు.తుది జట్లు (అంచనా)భారత్: గిల్, అభిషేక్, తిలక్, సూర్యకుమార్ (కెప్టెన్), జితేశ్, హార్దిక్, శివమ్ దూబే, అక్షర్, బుమ్రా, అర్ష్‌దీప్, వరుణ్.యూఏఈ: వసీమ్ (కెప్టెన్), షరాఫు, రాహుల్, ఆసిఫ్, ఫరూఖ్, హర్షిత్, సిమ్రన్‌జీత్, జవదుల్లా, హైదర్, సిద్దిఖీ, రోహిద్.పిచ్‌గత మార్చిలో భారత్ ఇక్కడ చాంపియన్స్ ట్రోఫీ ఆడిన సమయంలో నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగింది. కానీ ప్రస్తుతం దుబాయ్ ట్రాక్ పచ్చికతో కనిపిస్తోంది. దీంతో పేసర్లకు అనుకూలించే అవకాశం ఉంది.

# పిల్లల చదువులపై జీఎస్టీ వాత

జీఎస్టీలో విప్లవాత్మకమైన సవరణలు తీసుకొచ్చి పేద, మధ్యతరగతి వర్గాలకు ఊరట కలిగించామని కేంద్రంలోని ఎన్డీయే సర్కారు గొప్పలకు పోతున్నది. నిజానికి ప్రభుత్వ తాజా నిర్ణయాలతో సామాన్యులకు ఒరిగిందేమీ లేదన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతునాయి. జీఎస్టీలో (వస్తు, సేవల పన్ను) విప్లవాత్మకమైన సవరణలు తీసుకొచ్చి పేద, మధ్యతరగతి వర్గాలకు ఊరట కలిగించామని కేంద్రంలోని ఎన్డీయే సర్కారు గొప్పలకు పోతున్నది. నిజానికి ప్రభుత్వ తాజా నిర్ణయాలతో సామాన్యులకు ఒరిగిందేమీ లేదన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. పిల్లల స్కూల్ ఫీజుల విషయానికే వస్తే, జీఎస్టీ తాజా సవరణలతో స్కూల్ ఫీజుల భారం, టెక్స్ట్‌బుక్స్ రేట్లు అమాంతం పెరిగే ప్రమాదం ఉన్నదని ఆర్థిక విశ్లేషకులు చెప్తున్నారు. కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కోసం తీసుకొనే కోచింగ్, ఆన్‌లైన్ క్లాసులు, ట్యూషన్ ఫీజుల్లో కూడా ఏ మాత్రం ఊరట దక్కలేదని వివరిస్తున్నారు.వాత పెట్టారిలా..స్కూల్, కాలేజీల ఫీజులపై ఎలాంటి జీఎస్టీ భారం ఉండదని పైకి చెప్తున్న కేంద్రప్రభుత్వం.. పాఠశాల నిర్వహణ ఖర్చులపై మాత్రం ట్యాక్సుల మోత మోగించింది. సప్లిమెంటరీ ఎడ్యుకేషన్ కిందకు వచ్చే స్కూల్‌లో వినియోగించే ఐటీ సేవలు, క్లీనింగ్, సెక్యూరిటీ, మెయింటెనెన్స్, డెవలప్‌మెంట్ తదితరాలపై గతంలో 12 శాతంగా ఉన్న జీఎస్టీని ఇప్పుడు 18 శాతానికి పెంచింది. ప్రస్తుతం ట్యూషన్ ఫీజుతో పాటు సెక్యూరిటీ, స్కూల్ డెవలప్‌మెంట్, టెక్, ల్యాబ్ సర్వీసులు ఇలా అన్నింటినీ కలిపి స్కూల్ ఫీజుగా యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయి. తాజాగా సప్లిమెంటరీ ఎడ్యుకేషన్‌పై కేంద్రం జీఎస్టీని పెంచడంతో పిల్లల స్కూల్ ఫీజులు మరింతగా




పెరిగే ప్రమాదం ఉన్నదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ యాజమాన్యాలు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ)ని క్రెడిట్ చేసుకోలేవు కాబట్టి, ఈ పెరిగిన ఖర్చులు ఫీజుల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రులకు అదనపు భారాన్ని మిగల్చడం ఖాయమని విద్యావేత్తలు చెప్తున్నారుటెక్స్ట్‌బుక్స్‌పై భారమిలా.నోట్‌బుక్స్‌పై జీఎస్టీని ఎత్తేసిన కేంద్రం.. టెక్స్ట్‌బుక్స్, ప్రింటెడ్ స్టడీ మెటీరియల్‌పై మాత్రం 12 శాతంగా ఉన్న జీఎస్టీని 18 శాతానికి పెంచింది. దీంతో స్కూల్ పిల్లల టెక్స్ట్‌బుక్స్, కోచింగ్‌కు ప్రిపేరయ్యే విద్యార్థుల స్టడీ మెటీరియల్ ధరలకు రెక్కలు రానున్నాయి. కేంద్రం తాజా నిర్ణయంతో టెక్స్ట్‌బుక్స్, మెటీరియల్ ధరలు 10 శాతం నుంచి 15 శాతం మేర పెరిగే ప్రమాదం ఉన్నదని ది ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ (ఓపీఏ) జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ కమల్ మోహన్ చోప్రా అభిప్రాయపడ్డారు. ఇది దేశవ్యాప్తంగా 20 కోట్ల మంది విద్యార్థులపై, వారి కుటుంబ సభ్యులపై ఆర్థిక భారాన్ని మోపుతుందని పేర్కొన్నారు. ఈ నిర్ణయంపై కేంద్రం పునరాలోచించాలని డిమాండ్ చేశారు.కోచింగ్‌లు ప్రియమే!ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు, ట్యూషన్లు, ఆన్‌లైన్ కోర్సులు–లెర్నింగ్ ప్లాట్‌ఫాంలపై జీఎస్టీని కేంద్రం 18 శాతంగానే కొనసాగించింది. దీంతో జేఈఈ, నీట్, సివిల్స్, సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో చేరాలనుకొనే వారికి, ఆన్‌లైన్ లెర్నింగ్, క్లాసులు వినే విద్యార్థులకు ఫీజుల విషయంలో ఊరట దక్కలేదనే చెప్పాలి. ఉదాహరణకు.. జేఈఈ లేదా నీట్ కోచింగ్ కోసం ఒక విద్యార్థి రూ. 50 వేలు ఫీజు కడితే, దానికి జీఎస్టీ రూపంలో రూ. 9 వేల వరకూ అదనంగా చెల్లించాల్సిందే. ఇది మధ్యతరగతి కుటుంబాలకు పెను భారమేనని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రం తీసుకొన్న నిర్ణయాలపై పునరాలోచన చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మూడో రోజూ లాభాలే

భారత్‌తో ట్రేడ్ డీల్ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూల వ్యాఖ్యలు చేయడం మదుపర్లలో విశ్వాసం నింపింది. అలాగే అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధించవచ్చనే అంచనాలు కూడా పాజిటివ్ సెంటిమెంట్‌ను పెంచాయి. ఈ నెల 12వ తేదీన విడుదల కాబోతున్న ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా అంచనాలకు అనుగుణంగానే ఉండొచ్చని వార్తలు వస్తున్నాయి. ఇన్ని సానుకూలాంశాల నడుమ సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో కొనసాగుతున్నాయిమంగళవారం ముగింపు (81, 101)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 400 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ ట్రెండ్‌ను కొనసాగిస్తోంది. ఒక దశలో దాదాపు 540 పాయింట్లు లాభపడి 81,600 వేల మార్క్‌ను కూడా క్రాస్ చేసింది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 515 పాయింట్ల లాభంతో 81, 616 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 161 పాయింట్ల లాభంతో 25, 029 వద్ద




కొనసాగుతోంది సెన్సెక్స్‌లో ఒరాకిల్ ఫిన్‌సర్వ్, సయింట్, పెర్సిస్టెంట్, ఎంఫసిస్, టాటా ఎలక్సీ షేర్లు లాభాల్లో ఉన్నాయి . సుప్రీమ్ ఇండస్ట్రీస్, టీవీఎస్ మోటార్స్, హెూరీ మోటోకార్ప్, ఎల్ అండ్ టీ ఫైనాన్స్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 553 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 454 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.14గా ఉంది.

# జీఎస్టీ మార్పులు మన సొంత నిర్ణయాలు


మన దేశంలో జీఎస్టీ సంస్కరణలగురించి గత కొన్ని రోజులుగా రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ సంస్కరణల గురించి కీలక విషయాలను వెల్లడించారు. ఈ సంస్కరణలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల వచ్చినవి కావని, గత 18 నెలలుగా మనం సొంతంగా ప్లాన్ చేసినవని స్పష్టం చేశారు.ఈ సంస్కరణలు మన దేశ అవసరాల కోసం, మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి రూపొందించినవని ఆమె అన్నారు. ఈ సంస్కరణలు గత ఒకటిన్నర సంవత్సరాలుగా సిద్ధం చేసినట్లు చెప్పారు. అంటే, ఈ సంస్కరణలు హఠాత్తుగా, ఏదో అమెరికా సుంకాల ప్రభావంతో వచ్చినవి కాదన్నారు. ఇవి మన సొంత ఆలోచనలు, మన ప్రణాళికల ఫలితమన్నారు.మార్కెట్‌పై ఆధారపడినమరోవైపు అమెరికా 50% సుంకాలు విధించినప్పటికీ, దాని ప్రభావం మన ఎగుమతుల్లో అమెరికా మార్కెట్‌పై ఆధారపడిన వాళ్లకే ఎక్కువగా ఉందన్నారు. మేము ఈ సుంకాల వల్ల ప్రభావితమైన పరిశ్రమల నష్టాలను అంచనా వేస్తున్నామని, వాళ్ల నుంచి వస్తున్న సమాచారం ఆధారంగా సపోర్ట్ స్కీమ్‌ల గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఈ సమస్యను సీరియస్‌గా తీసుకుందన్నారు.దీంతోపాటు అమెరికాతో దౌత్య పరమైన




చర్చలు కూడా జరుగుతున్నా యని, ట్రేడ్ నెగోషియేషన్స్ ఇంకా కొనసాగు తున్నాయన్నారు. అదే సమయంలో ఈ సుంకాల వల్ల విదేశీ పెట్టుబడులపై ప్రభావం పడొచ్చు కాబట్టి, దాన్ని కూడా గమనిస్తున్నా మని వెల్లడించారు.సమాచారం తీసుకునిఈ సంస్కరణలు కేవలం ఆర్థిక అంశాలతోనే కాదు, రాజకీయ వాతావరణంతో కూడా ముడిపడి ఉన్నాయి. ఎన్నికల తర్వాత బీజేపీ తమ ఎన్డీఏ కూటమిని బలోపేతం చేసే ప్రయత్నంలో ఉంది. ఈ నేపథ్యంలో జీఎస్టీ సంస్కరణలు మరింత కీలకంగా మారాయి. పరిశ్రమల నుంచి సమాచారం తీసుకుని, సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని నిర్మలా స్పష్టం చేశారు.తాత్కాలికం కాదుమార్కెట్‌ల విషయానికొస్తే, గ్లోబల్ అనిశ్చితుల వల్ల ఇన్వెస్టర్లలో కొంత ఆందోళన ఉందని ఆమె అంగీకరించారు. కానీ సంస్కరణలను మార్కెట్‌ల తక్షణ స్పందనతో జడ్జ్ చేయకూడదని ఆమె పేర్కొన్నారు. ఈ సంస్కరణలు దీర్ఘకాలిక లక్ష్యాల కోసం, కానీ తాత్కాలిక మార్కెట్ హెచ్చుతగ్గుల కోసం కాదన్నారు. మీరు ఈ సంస్కరణల గురించి ఏమనుకుంటున్నారో కామెంట్స్ రూపంలో తెలియజేయండి.

# పండుగ ముందు మహిళలకు షాక్

రోజు రోజుకు బంగారం ధరలు పెరుగుతూ, సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇప్పటికే గోల్డ్ రేట్స్ లక్ష మార్క్ దాటిన విషయం తెలిసిందే. అయినా రోజు రోజుకు ధరలు పెరుగుతూ మధ్యతరగతి వారికి భారంగా మారుతున్నాయి. నేడు సెప్టెంబర్ 10 బుధ వారం రోజున బంగారం ధరలు భారీగా పెరిగాయి. కాగా, తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.నేడు సెప్టెంబర్ 10 బుధ వారం రోజున 10



గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,10,509 గా ఉంది. అదే విధంగా 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,01,300 గా ఉంది.నేడు గ్రాముల ధర రూ.1,01,300వద్ద ఉందిహైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,10,509 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,01,300 వద్ద ఉంది. బంగారం ధర రూ.1,10,509 ఉండగా, 22 10 గ్రాముల ధర రూ.1,01,300వద్ద ఉంది

మల్కాజిగిరి

Volume : 1
Issue No : 96

Thursday,september,11,2025

గురువారం,
సెప్టెంబర్ 11, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY




# హీటెక్కిన బిగ్ బాస్ హౌజ్



బిగ్‌బాస్ సీజన్ తాజా ఎపిసోడ్‌లో మొదటి వారం నామినేషన్లు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. కామనర్లు, సెలబ్రిటీలు ఇద్దరూ వ్యూహాత్మకంగా నామినేట్ చేస్తూ గేమ్‌ను హీటెక్కించారు. ముఖ్యంగా సంజనకి ఎక్కువమంది నామినేషన్ వేయడం గమనార్హం. మానిటర్ సూచనలు పట్టించుకోకుండా ఆమె ప్రవర్తించిన తీరు, ఇతర హౌస్‌మేట్లకు ఆగ్రహం తెప్పించినట్లు కనిపించింది. తాజాగా విడుదలైన ప్రోమో ప్రారంభంలో సుత్తి గేమ్‌లో భరణి–ఇమ్మాన్యుయేల్ పోటీపడ్డారు. చివరికి భరణి గెలిచి, తన నామినేషన్ పవర్‌ను ఉపయోగించి సంజనను నామినేట్ చేశాడు. ఆ తర్వాత సుత్తిని శ్రీజకి అందజేశాడు.శ్రీజ ముందుగా సంజనపై నిప్పులు చెరిగింది. "షాంపూ బాటిల్ బాత్రూంలో పెట్టడం వల్లే ఇబ్బంది అయ్యింది. మా మాట వినకుండా మీరు మీ స్టాండ్ మీదే ఉంటానన్నారుగా.. అది అసలు స్టాండ్‌యే కాదు" అని సంజనపై ఫైర్ అయింది. దీంతో పాటు తనూజను కూడా నామినేట్ చేస్తూ, ఆమె గత కొన్ని రోజులుగా తాను వేసే కామెంట్లపై అసంతృప్తి వ్యక్తం చేసింది.ఈ క్రమంలో తనూజ తనపై వస్తున్న ఆరోపణలపై అభ్యంతరం వ్యక్తం చేసింది. "మేమూ మనుషులమే.. ఒక్కసారి మీరు చెబితే సరిపోతుంది.. ప్రతి ఒక్కరు వచ్చి అదే మాటలు చెబితే ఎలా?" అంటూ ఘాటుగా స్పందించింది.శ్రీజ వంట గురించి చేసిన వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేసింది. ఇదే సమయంలో పవన్ .. "నువ్వు మనుషుల్లా చూడట్లేదు" అనడంతో తనూజ కాస్త నొచ్చుకున్నట్టు ప్రోమోలో స్పష్టమైంది. ఈ ఉద్రిక్త వాతావరణంలో హరీష్ మాట్లాడుతూ.. "నీ దయా దాక్షిణ్యాల మీద మేము బతుకుతున్నామా?" అంటూ తనూజపై ఫైర్ అయ్యాడు. దీనికి కౌంటర్‌గా తనూజ.. "నా బాడీ లాంగ్వేజ్ గురించి మాట్లాడే హక్కు మీకు లేదు" అంటూ గట్టిగానే స్పందించింది. అయితే అదే సమయంలో భరణి మాస్క్‌మ్యాన్ వైపు దూసుకెళ్లే ప్రయత్నం చేశాడు, అయితే ఇమ్మాన్యుయేల్ అతన్ని అడ్డుకున్నారు. నామినేషన్లు ముగిసిన తర్వాత, సుమన్ శెట్టితో మాట్లాడుతూ తనూజ భావోద్వేగానికి లోనయ్యింది. నామినేషన్ వలన కాదు%ెౌ% కానీ ఒక ఆడ పిల్ల బిహేవియర్ గురించి ఇలా మాట్లాడడం బాధిస్తోంది. బయట ప్రపంచంలో ఇది ఎలా ప్రభావం చూపుతుంది అంటూ తనూజ కన్నీళ్లు పెట్టుకుంది. ప్రస్తుతం ఈ ప్రోమో వైరల్‌గా మారింది.

# ఆసక్తి రేపుతున్న భద్రకాళి ట్రైలర్




తెలుగు ప్రేక్షకులను బిచ్చగాడు సినిమాతో అలరించిన విజయ్ ఆంటోని చివరిగా మార్గన్ చిత్రంతో పలకరించాడు. ఈ మూవీ విజయం తర్వాత విజయ్ ఆంటోనీ మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్‌తో 'భద్రకాళి' వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. రగ్గడ్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం సెప్టెంబర్ 19న రిలీజ్ కానుందని మేకర్స్ అనౌన్స్ చేశారు.తెలుగులో మార్గన్ సినిమాను విజయం దిశగా నడిపించిన ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను కూడా తెలుగులో విడుదల చేస్తున్నారు.. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సపోర్ట్ కూడా ఉండడంతో ఈ సినిమాపై అంచనాలు బాగానే ఉన్నాయి.తాజాగా ట్రైలర్ విడుదల చేశారు. రాజకీయ నేపథ్యంలో దర్శకుడు అర్జున్ తెరకెక్కిస్తుండగా, తరతరాల పౌరుషం..తెగింపునకి వెనకాడదు అంటూ ఎన్నికలు, డబ్బు చుట్టూ పలు సంభాషణలు ఆసక్తిరేపుతున్నాయి. ప్రస్తుతం ఈ ట్రైలర్ ఆసక్తి రేపుతుంది.ఈ సినిమాలో వాగై చంద్రశేఖర్, సునీల్ కృష్ణపాని, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బాట్, రియా జితు, మాస్టర్ కేశవ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. షెల్లీ కాలిస్ట్ డీవోపీ, విజయ్ ఆంటోనీ స్వయంగా మ్యూజిక్ అందిస్తున్నారు. రేమండ్ డెరిక్ ఎడిటర్. రాజశేఖర్ ఫైట్ మాస్టర్. శ్రీరమన్ ఆర్ట్ డైరెక్టర్. తెలుగులో డైలాగ్స్‌ని రాజశేఖర్ రెడ్డి రాశారు. తాజాగా విడుదలైన ట్రైలర్‌పై మీరు ఓ లుక్కేయండి.

# కొద్దిగా బ్రేక్ కావలి మనసులో మాట బయటపెట్టారు రష్మిక



ఎంత స్టార్ హీరోయిన్ అయినా ఎవరి ఇబ్బందులు వారికి ఉంటాయి. ముఖ్యంగా ఓ మాత్రం బ్రేక్ లేకుండా షూటింగ్ షెడ్యూల్స్, ఆ షెడ్యూల్స్ కోసం చేసే ట్రావెల్స్ నటీ నటులను తెగ ఇబ్బంది పెట్టేస్తాయి. తాజాగా ఈ విషయం గురించి తన మనసులో మాట బయటపెట్టారు రష్మిక మందన్న.. ఇంతకీ ఆమె ఏమన్నారురు?రీసెంట్‌గా ఓ ఫ్లైట్ జర్నీ కోసం ఉదయం 3.50కే ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లిన రష్మిక మందన్న ఆ జర్నీ గురించి ఇంట్రస్టింగ్ పోస్ట్ పెట్టారు. ఈ ప్రయాణం కోసం రెండు గంటల ముందే ఎయిర్ పోర్ట్‌కు వెళ్లాల్సి రావటంతో ఆ కష్టాన్ని కాస్త ఫన్నీగా అభిమానులతో షేర్ చేసుకున్నారు. రీసెంట్‌గా ఓ ఫ్లైట్ జర్నీ కోసం ఉదయం 3.50కే ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లిన రష్మిక మందన్న ఆ జర్నీ గురించి ఇంట్రస్టింగ్ పోస్ట్ పెట్టారు. ఈ ప్రయాణం కోసం రెండు గంటల ముందే ఎయిర్ పోర్ట్‌కు వెళ్లాల్సి రావటంతో ఆ కష్టాన్ని కాస్త ఫన్నీగా అభిమానులతో షేర్ చేసుకున్నారు."ఇది రాత్రా..? పగలా..? అర్థం కావడం లేదు" అంటూ కామెంట్ చేశారు నేషనల్ క్రష్.తన పోస్ట్‌లో రష్మిక మరో ఇంట్రస్టింగ్ థాట్ షేర్ చేసుకున్నారు. బిజీగా ఉంటే టైమ్ దొరకదు, టైమ్ దొరికితే బిజీగా లేనట్టే అంటూ లైఫ్ లెసన్‌ను పంచుకున్నారు. "ఇది రాత్రా..? పగలా..? అర్థం కావడం లేదు" అంటూ కామెంట్ చేశారు నేషనల్ క్రష్.తన పోస్ట్‌లో రష్మిక మరో ఇంట్రస్టింగ్ థాట్ షేర్ చేసుకున్నారు. బిజీగా ఉంటే టైమ్ దొరకదు, టైమ్ దొరికితే బిజీగా లేనట్టే అంటూ లైఫ్ లెసన్‌ను పంచుకున్నారు.రష్మిక చేసిన ఈ చిన్న కామెంట్‌లోనే స్టార్ లైఫ్ రిథమ్‌కి సంబంధించిన నిజం దాగి ఉందంటున్నారు క్రిటిక్స్. ఈ కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్స్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.రష్మిక చేసిన ఈ చిన్న కామెంట్‌లోనే స్టార్ లైఫ్ రిథమ్‌కి సంబంధించిన నిజం దాగి ఉందంటున్నారు క్రిటిక్స్. ఈ కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్స్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.ప్రజెంట్ తెలుగు హిందీ భాషల్లో కలిపి మూడు సినిమాలతో బిజీగా ఉన్నారు రష్మిక మందన్న తెలుగులో గర్ల్‌ఫ్రెండ్ సినిమాలో నటిస్తున్న ఈ బ్యూటీ, పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతున్న థామ, మైసా సినిమాల్లో డిఫరెంట్స్‌లో కనిపించబోతున్నారు. ప్రజెంట్ తెలుగు హిందీ భాషల్లో కలిపి మూడు సినిమాలతో బిజీగా ఉన్నారు రష్మిక మందన్న తెలుగులో గర్ల్‌ఫ్రెండ్ సినిమాలో నటిస్తున్న ఈ బ్యూటీ, పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతున్న థామ, మైసా సినిమాల్లో డిఫరెంట్స్‌లో కనిపించబోతున్నారు.

# ఈసారి హిట్ పక్కా అంటున్న బెల్లంకొండ శ్రీనివాస్




అల్లుడు శ్రీనుతో అదిరిపోయే ఎంట్రీ ఇచ్చారు బెల్లంకొండ శ్రీనివాస్.. ఈ సినిమా కాస్ట్ ఫెయిల్యూర్‌గా నిలిచినా డెబ్యూ హీరోకు పర్ఫెక్ట్ ఎంట్రీగా నిలిచింది.దీని తర్వాత స్పీడున్నోడు పోయినా.. జయ జానకీ నాయకాతో మాస్‌కు బాగా చేరువయ్యారు బెల్లంకొండ. మాస్ సినిమాలు చేస్తూనే సీత, రాక్షసుడు లాంటి డిఫరెంట్ సినిమాలు ట్రై చేసారు ఈ కుర్ర హీరో.దీని తర్వాత స్పీడున్నోడు పోయినా.. జయ జానకీ నాయకాతో మాస్‌కు బాగా చేరువయ్యారు బెల్లంకొండ. మాస్ సినిమాలు చేస్తూనే సీత, రాక్షసుడు లాంటి డిఫరెంట్ సినిమాలు ట్రై చేసారు ఈ కుర్ర హీరో.తెలుగుతో పాటు హిందీలోనూ బెల్లంకొండకు మంచి గుర్తింపు ఉంది.. ముఖ్యంగా యూ ట్యూబలో ఈ హీరో సినిమాలకు అదిరిపోయే క్రేజ్ ఉంది. జయ జానకీ నాయకాకు యూ ట్యూబ్‌లో 953 మిలియన్ వ్యూస్ వచ్చాయి.. ఇక సీత హిందీ వర్షన్‌కు 700 మిలియన్, కవచం సినిమాకు 400 మిలియన్ల వ్యూస్ ఉన్నాయి. తెలుగుతో పాటు హిందీలోనూ బెల్లంకొండకు మంచి గుర్తింపు ఉంది.. ముఖ్యంగా యూ ట్యూబలో ఈ హీరో సినిమాలకు అదిరిపోయే క్రేజ్ ఉంది. జయ జానకీ నాయకాకు యూ ట్యూబ్‌లో 953 మిలియన్ వ్యూస్ వచ్చాయి.. ఇక సీత హిందీ వర్షన్‌కు 700 మిలియన్, కవచం సినిమాకు 400 మిలియన్ల వ్యూస్ ఉన్నాయి.ఛత్రపతితో నేరుగా నార్త్ ఆడియన్స్‌ను పలకరించారు బెల్లంకొండ.గుర్తింపు ఉన్నా.. కొన్నేళ్లుగా కోరుకున్న హిట్ రావట్లేదు బెల్లంకొండకు. మొన్నొచ్చిన భైరవం సైతం అంచనాలు అందుకోలేదు. ప్రస్తుతం కిష్కింధపురితో వస్తున్నారు ఈ హీరో. ఛత్రపతితో నేరుగా నార్త్ ఆడియన్స్‌ను పలకరించారు బెల్లంకొండ.గుర్తింపు ఉన్నా.. కొన్నేళ్లుగా కోరుకున్న హిట్ రావట్లేదు బెల్లంకొండకు. మొన్నొచ్చిన భైరవం సైతం అంచనాలు అందుకోలేదు. ప్రస్తుతం కిష్కింధపురితో వస్తున్నారు ఈ హీరో.సెప్టెంబర్ 12న విడుదల కానున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ట్రైలర్, పాటలకు మంచి రెస్పాన్స్ వస్తుంది. చూడాలిక.. ఈ సినిమాతో బెల్లంకొండ హిట్ కొడతారా లేదా అనేది. సెప్టెంబర్ 12న విడుదల కానున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ట్రైలర్, పాటలకు మంచి రెస్పాన్స్ వస్తుంది. చూడాలిక.. ఈ సినిమాతో బెల్లంకొండ హిట్ కొడతారా లేదా అనేది.

# కాంతార చాప్టర్ 1 పంపిణీ హక్కులను కొన్న స్టార్ హీరో



ప్రస్తుతం టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ మూవీ కాంతార చాప్టర్ 1. కన్నడ హీరో రిషబ్ శెట్టి నటించి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని హొంబలే ఫిల్మ్స్ నిర్మిస్తుంది. మరికొన్ని రోజుల్లో ఈ మూవీ ప్రమోషన్స్ స్టార్ట్ చేయనున్నారు. హొంబాలే ఫిల్మ్స్ ఈ సినిమా పంపిణీ, ఇతర వ్యాపారాలను స్టార్ట్ చేయనుంది. ఒక పాన్ ఇండియా స్టార్ నటుడు ఈ సినిమా పంపిణీ హక్కులను కొనుగోలు చేశాడు. మలయాళీ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ 'కాంతార చాప్టర్ 1' సినిమా కేరళ పంపిణీ హక్కులను కొనుగోలు చేశారు. హొంబాలే, పృథ్వీరాజ్ సుకుమారన్ మధ్య చాలా దగ్గరి సంబంధం ఉంది,ఇవి కూడా చదవండి: ఇది సక్సెస్ అంటే.. రూ.4 కోట్లు పెడితే.. రూ.121 కోట్ల కలెక్షన్స్.. థియేటర్లను శాసించిన సినిమా..'గతంలో హొంబాలే నిర్మించిన 'కేజీఎఫ్', 'కేజీఎఫ్ 2', 'కాంతారా' సినిమాల కేరళ రాష్ట్ర పంపిణీ హక్కులను పృథ్వీరాజ్ సుకుమారన్ కొనుగోలు చేశారు. ఇప్పుడు 'కాంతారా చాప్టర్ 1' సినిమా పంపిణీ హక్కులను కూడా పృథ్వీరాజ్ కొనుగోలు చేశారు. 'కాంతార చాప్టర్ 1' భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా ఒకేసారి విడుదల కానుంది. 'కాంతార చాప్టర్ 1' ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, అనేక ఇతర ప్రదేశాలలో భారీ స్థాయిలో విడుదల కానుంది. హొంబాలే ఫిల్మ్స్ విదేశీ పంపిణీ హక్కులను భారీ మొత్తానికి అమ్మినట్లు సమాచారం.'కాంతార: చాప్టర్ 1' గతంలో విడుదలైన 'కాంతార' చిత్రానికి ప్రీక్వెల్. బడ్జెట్ 'కాంతార' కంటే ఐదు నుండి ఆరు రెట్లు ఎక్కువ. ఈ చిత్రంలో రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తోంది. కొంతమంది హాలీవుడ్ సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి పనిచేశారు. ఈ చిత్రం అక్టోబర్ 2న విడుదల కానుంది.

# అనిరుధ్‌ని ఓ రేంజ్‌లో ఆడుకుంటున్న విజయ్ ఫ్యాన్స్



కోలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ ఈ మధ్య విజయ్ అభిమానుల కోపానికి గురవుతున్నారు. కారణం లియో సినిమా ఒరిజినల్ సౌండ్ ట్రాక్ . విజయ్ ఫ్యాన్స్ గత ఏడాది నుంచి లియో సినిమా ఓఎస్‌టీ కోసం ఎదురుచూస్తున్నారు. కానీ అది ఇప్పటికీ విడుదల కాలేదు. మరోవైపు, ఇటీవల రిలీజ్ అయిన రజనీకాంత్ కూలీ సినిమాకు మాత్రం సెప్టెంబర్ 10న ఓఎస్‌టీ రిలీజ్ చేస్తున్నట్లు అనిరుధ్ అధికారికంగా ప్రకటించారు. దీంతో అభిమానులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. విజయ్ సినిమాని నిర్లక్ష్యం చేస్తూ, రజనీకాంత్ సినిమాకు ప్రాధాన్యం ఇస్తున్నాడు. లియో కోసం ఎలాంటి శ్రద్ధ పెట్టడంలేదని స్పష్టంగా తెలుస్తోంది అంటూ వారు సోషల్ మీడియాలో విమర్శలు గుప్పిస్తున్నారు.ఈ మధ్యకాలంలో స్టార్ హీరోల సినిమాలకు ఓఎస్‌టీ విడుదల చేయడం ఒక ట్రెండ్ అయింది. అభిమానులు ఆ మ్యూజిక్ ట్రాక్‌లను ఉపయోగించి సోషల్ మీడియాలో ఫ్యాన్ వీడియోలు చేయడం, సినిమాపై మళ్లీ చర్చ మొదలు పెట్టడం వల్ల సినిమా బజ్ కూడా పెరుగుతుంది. అందుకే ప్రతి హీరో అభిమానులు మ్యూజిక్ డైరెక్టర్లను ఒత్తిడి చేస్తున్నారు. లియో సినిమాలో అనిరుధ్ ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇప్పటికే మంచి హైప్ తెచ్చుకుంది. అందుకే అభిమానులు ఓఎస్‌టీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కూలీ సినిమా థియేటర్స్‌కి వచ్చి నెల కూడా కాకముందే ఓఎస్‌టీని రిలీజ్ చేయడం రజనీకాంత్ అభిమానులకు పండగ వాతావరణం కలిగించింది. అయితే అదే ఉత్సాహాన్ని విజయ్ అభిమానులు పొందలేకపోతుండటంపై వారు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. "ఎందుకు లియో ఓఎస్‌టీ ఇంకా రాలేదు? ఇదే ప్రశ్న ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఎంతగా కోరినా అనిరుధ్ స్పందించడం లేదని విజయ్ అభిమానులు ఆరోపిస్తున్నారు. ఇక కూలీ ఓఎస్‌టీ రిలీజ్‌తో మరోసారి ఈ చర్చ మళ్లీ హాట్ టాపిక్ అయ్యింది. ఇప్పటికీ అయినా అనిరుధ్ లియో ఓఎస్‌టీ విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా లేదా అనేది చూడాలి. చేయకుంటే మాత్రం విజయ్ అభిమానుల విమర్శలు మరింత తీవ్రమవడం ఖాయం.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567